

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

బాలుడి మీది నుంచి వెళ్లిన స్కూల్ బస్సు

- అక్కడికక్కడే మృతి, గ్రామస్తుల ఆందోళన
- పెద్ద అంబర్‌పేట కుంట్లూర్‌లో ఘటన



▸ వివరాలు మెయిన్‌లో..

ఆ నలుగురితో
మంత్రి మల్లారెడ్డికి గుబులు..!

- బలమైన బీసీ యాదవ,గౌడ సామాజిక వర్గం నేతలు కావడమే కారణం
- కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేరికతో పెరిగిన మరింత బలం

8 లో..

నగరంలో
నామినేషన్లకు సర్వం సిద్ధం

- గ్రేటర్‌లో భారీ బందోబస్తు
- అఫిడవిట్‌లోని అన్ని కాలమ్స్ తప్పనిసరి
- క్రిమినల్ రికార్డులు సైతం చూపించాల్సిందే
- ఆర్.ఓ కార్యాలయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురికి అనుమతి
- ఇండిపెండెంట్‌లకు పది మంది ప్రపోజ్‌లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసన సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానున్న నేథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలో ఆర్వో కార్యాలయాల్లో అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సివిల్ పోలీసులతోపాటు కేంద్రబలగాలను రంగంలోకి దించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేవింధగా అన్ని చర్యలు చేపట్టారు. గ్రేటర్ వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేసిన పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈవీఎంలను మొదటి దశ పరిశీలించిన అధికారులు సంబంధిత నియోజకవర్గాల ఆర్.ఓలకు అప్పగించారు. స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలను భద్రపరిచారు. స్ట్రాంగ్ రూంల వద్ద భారీబందోబస్తును ఏర్పాటు చేశారు.

10 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ

నేటి నుంచి నామినేషన్లు షురూ కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని 15 నియోజకవర్గాలతోపాటు శివార్లు ప్రాంతాల్లో సర్వం సిద్ధం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నవంబర్ 3 నుంచి నవంబర్ 10 వరకు అన్ని పనిదినాల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. అఫిడవిట్‌లోని అన్ని కాలమ్స్‌ను తప్పనిసరిగా నింపాల్సి ఉం టుంది. అభ్యర్థి నామినేషన్‌తోపాటు ఎలక్టోరల్ పేరు ఉన్న కాపీని జతచేయాలి. పోటీలో ఉన్న అభ్యర్థి గుర్తింపు పొందిన జాతీయ పార్టీ కానీ, రిజిస్ట్రేషన్ పార్టీకి చెందిన వారికి కేవలం ఒకరు మాత్రమే ప్రపోజ్ చేయ వచ్చు. అయితే ఇండిపెండెంట్‌లకు పది మంది ప్రపోజ్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో సైతం నామినేషన్ వేయవచ్చు. హార్డ్ కాఫీని మాత్రం ఆర్ఓ సూచించిన తేదీన సమర్పించాలి. మిగతా 2లో

ఎన్నికలకు పటిష్టమైన భద్రత

- క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేశాం
- మరిన్ని చెక్‌పోస్టులు
- సీపీ డీ.ఎస్.ఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పూర్తిచేసేందుకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించేదుకు గురువారం ఆయన మాడ్గుల, యాచారం పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఇబ్రహీంపట్నం, మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెక్ పోస్టుల ఏర్పాట్లను పరిశీలించారు. తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్టు తెలిపారు. రాచకొండ పరిధిలో దాదాపు 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ఎక్కడిక్కడ



తనిఖీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసంమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకూ రాచకొండ పరిధిలో జరిపిన తనిఖీల్లో దాదాపు రూ. 40 కోట్ల రూపాయల నగదును సీజ్ చేసినట్లు వివరించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను సిబ్బందికి అందించామని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించామన్నారు. రాచకొండ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. పాత నేరస్తులను బైండోవర్ చేస్తున్నామని, మాడ్గుల పరిధిలో 90 మందికిపైగా గత ఎన్నికల సమయంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు. మాడ్గుల పరిధిలో ఈ ఏడాది జరిగిన ఐదు దొంగతనాలలో 4 కేసుల్ని ఇప్పటికే పరిష్కరించామని , 85 శాతం ఆస్తి రికవరీ చేసినట్టు వెల్లడించారు.

డే స్కాలర్
విద్యార్థులకు భోజన వసతి కల్పిస్తాం



- అదనపు కలెక్టర్ మధుసూదన్
- బహదూర్‌పుర మండలంలోని అంధుల బాలుర హాస్టల్ పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

బహదూర్‌పుర మండలంలోని అంధుల బాలుర హాస్టల్‌ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, డీఈవో ఆర్.రోహిణి, డిజిబుల్ ఏడి రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని సమస్యలను తెలుసుకున్నారు. డేస్ కాలర్ విద్యార్థులకు భోజన వసతి కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజుమ్, ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి, వార్డెన్ చిరంజీవి పాల్గొన్నారు.

మంచికి, చెడుకు మధ్య యుద్ధం

- రాముడికి రావణుడికి మధ్య యుద్ధంలో ధర్మం గెలుస్తుంది
- రాష్ట్ర మంత్రి హరిశ్ రావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

మంచికి చెడుకు మధ్య, రాముడికి రావణుడికి మధ్య జరుగుతున్న యుద్ధంలో ధర్మం గెలుస్తుందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి లక్ష్మీ సాయి గార్డెన్ లో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఇన్‌చార్జీ జితేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇక్కడ ఎన్నికలు మంచి మనసున్న మనిషి, మాటలు, ముఠాల మనిషి మధ్య పోటీ అన్నారు. మైనంపల్లి స్వార్థం కోసం పార్టీ మారాడని తెలిపారు. మెదక్, మల్కాజగిరి రెండు చోట్ల ఓడటం ఖాయమన్నారు. కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా అని ప్రశ్నించారు. మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంపీగా ఓడినా ప్రజాసేవ మరచిపోలేదని చెప్పారు. 9 ఏండ్ల తెలంగాణలో కరువు లేదు, కర్ఫ్యూ లేదు



అని.. సీఎం ప్రతీ ఇంటికి నీళ్ళు ఇస్తున్నడాని చెప్పారు. కర్ణాటకలో కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని.. కేసీఆర్ చేతిలో తెలంగాణ ఉంటే ప్రశాంతంగా ఉంటుందన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి మోడల్ గా మారిందన్నారు.

రాహుల్ గాంధీ ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి పోతున్నాడని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడ అయినా ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే, నేడు పోదాం పద సర్కారు దవాఖాన అని మల్కాజ్ గిరి ప్రజలకు సీఎం గారు 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కట్టిస్తున్నరని తెలిపారు. అందులోనే 250 పడకల మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిలో ఉంటాయని, అల్వాల్ లో కార్పొరేట్ వైద్య సేవలు అందనున్నాయని చెప్పారు.

కెసిఆర్ ప్రేమ గుణం ఉంది.. అంతే గానీ పగ గుణం లేదన్నారు. 28 రోజులు కష్టపడి రాజశేఖర్ రెడ్డిని గెలిపించండి... తాను దత్తత తీసుకొని అభివృద్ధికి బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఏ సర్వే చూసినా 75 నుండి 80 సీట్లతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం అని అన్నారు. కర్ణాటకలో కుర్చీల కొట్లాట జరుగుతున్నదన్నారు. రాష్ట్రం కేసీఆర్ చేతుల్లో ఉండాలా, గుండాలు, దొంగలు, ముఠాల చేతుల్లో ఉండాలా అన్నారు.

సన్నీ డియోల్, రజినీ కాంత్ హైదరాబాద్ వచ్చి ఇక్కడి అభివృద్ధిని మెచ్చుకున్నారని.. పక్క రాష్ట్రంలో ఉన్న రజినిలకు అర్థం అయ్యింది కానీ కాంగ్రెస్ గజినిలకు అర్థం కావడం లేదన్నారు. మిగతా 6 లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ గెలుపు తథ్యం

- కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించి ఆయన మాటా ్లడారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజల సమస్యలపై అవగాహన లేదని, వారు సమస్యలు పట్టించుకోరని అలాంటి వారికి ఓటు వేయొద్దన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయని అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం మరింత అభివద్ధి చెందాలంటే రెండోసారి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్దార్థ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, అమునూరు సతీష్ బాబ్లీ, జాఫర్, ప్రవీణ్ పటేల్, చేగురి రఘు, మహేష్ ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్లకు సర్వం సిద్ధం

నామినేషన్లకు పకడ్బందీ ఏర్పాట్లు :
జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

శాసనసభ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో నగరంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తి అయ్యేంత వకు రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద అభ్యర్థులు 100 మీటర్ల దూరాన్ని పాటించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నామినేషన్ రోజు అభ్యర్థితో కలిసి మరో నలుగురికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినే షన్లు స్వీకరిస్తామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఫాం 12 దరఖాస్తులు అందించాలని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

క్రిమినల్ రికార్డులను పబ్లిష్

అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో ఆర్.ఓ కార్యాలయాలకు ర్యాలీలు, గుంపులు గుంపులుగా రావడాన్ని నిషేధించారు. నామినేషన్ వేసేటప్పుడు ఆర్.ఓ కార్యాలయంలోకి మూడు వాహనాలను మాత్రమే అనుమిస్తారు. అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే అనుమతిస్తారు. పోటీలో ఉండే అభ్యర్థులు తన నామనిషేన్ పత్రాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లను వేయొచ్చు. అభ్యర్థి సమర్పించే అఫిడవిట్‌లో మాత్రం ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వంటి నేర చరిత్ర మొత్తాన్ని వివరించాలి. అంతేకాకుండా తమ క్రిమినల్ రికార్డులను లీడింగ్ న్యూస్ పేపర్స్, టీ.వీ ఛానళ్లలో ప్రకటించాలి.

ఎన్నికల ప్రవర్తన నియమావళి
పాటించాలి : సీపీలు

ఎన్నికలు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని పోలీస్ అధికారులు సూచించారు. ప్రచారంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా ముందస్తు పర్మిషన్ తీసుకోవాలని హైదరాబాద్ సీపీ సందీప్ శాడిల్యా, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ సీపీ స్టిఫెన్ రవింద్రా తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే స్థలం, సమయం తదితర వివరాలను స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. లౌడ్ స్పీకర్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిం చిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అడిక్‌మెట్ డివిజన్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర



నవతెలంగాణ-ముషీరాబాద్

అడిక్ మెట్ డివిజన్ ఫ్లైఓవర్ వద్ద గల హనుమాన్ దేవాలయంలో ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. డివిజన్‌లోని, జండా గల్లి, కట్టంబాయి, లలిత నగర్ కమ్యూనిటీ హాల్, పాపడ్ గల్లి, వర్మ హోటల్ గల్లి, కల్లు కాంపౌండ్ గల్లి, వడ్డెర బస్తి, నిబ్రస్కాన్ హోటల్, బస్తీలలో ఎన్నికల ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ ప్రభాకర్ తో కలిసి ఇంటింటికి పర్యటిస్తూ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించి ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సురేందర్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, బొట్టు శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొట్టు శ్రీనివాస్ అన్నారు. అడిక్‌మెట్ డివిజన్ లో పాదయాత్రలో ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇతర పార్టీలు కనుసన్నల్లో కూడా కానరావడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకు పోతుందని ఎమ్మెల్యే గోపాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ ప్రెసిడెంట్ బల్ల శ్రీనివాస్ రెడ్డి, ఖదీర్, రజిని కాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఖైరతాబాద్ జోన్ డీఎంహెచ్ఓ డాక్టర్ పి.శ్రీనివాస్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని ఖైరతాబాద్ జోన్ డీఎంహెచ్ఓ డాక్టర్ పి శ్రీనివాస్ అన్నారు. గురువారం బేగంబజార్‌లోని పానీపూర క్లస్టర్ ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చిన రోగులకు రక్త పరీక్ష నిర్వహించి మందులను అందజేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించినప్పుడే ప్రభుత్వ వైద్యంపై రోగులకు భరోసా కలుగుతుందని చెప్పారు. గర్భిణులకు అందించే న్యూట్రిషన్ కిట్టు వివిధ రకాల బెనిఫిట్స్ చెప్పాలని వైద్యులకు,ఏఎన్ఎం లకు చెప్పారు. తాను ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తానని కావున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పానీపూర క్లస్టర్ ఎస్‌పీహెచ్ ఓ డాక్టర్ మల్లీశ్వరి, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అరవింద్, డాక్టర్ రామ్ చందర్, డాక్టర్ రఫత్ తన్వీర్, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బుశ్రా, డాక్టర్ రవికాంత్, డాక్టర్ నికిత, డాక్టర్ అనుదీప్,ఏఎన్ఎంలు ,ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు ,అకౌంటెంట్లు వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన 200 మంది బీజేపీ మహిళలు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలోనే అతి పెద్ద దళితవాడ. అక్కడ దళితులు ఎక్కువ. గతంలో ప్రస్తుత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి రాష్ట్రానికి వచ్చినప్పుడు ఈ దళితవాడలో ఒక దళితుడి ఇంట్లో భోజనం చేశారు. ఆ వాడ పేరు భరత్‌నగర్. అంబర్‌పేట నియోజకవర్గం, బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో ఉంది. ఈ వాడలోని ప్రజలు చాలా మంది గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ వైపు ఉన్నారు. అయితే కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఈ బస్తీకి ఏమీ చేయలేదని ప్రజలు నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుత సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు బస్తీ ప్రజలకు చాలా మందికి అందడంతో వారంతా సంతోషంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బస్తీకి చెందిన 200 మంది మహిళలు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరంతా తాము ఈసారి ఖచ్చితంగా కారు గుర్తుకు ఓటు వేస్తామని, కాలేరు వెంకటేశ్‌ను గెలిపిస్తామని చెప్పారు. తనకు మద్దతు తెలిపినందుకు మహిళలు అందరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే ఐదేండ్లు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్ సీనియర్ నాయకులు రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తారా స్థాయికి చేరిన ఎస్ఎఫ్ఏ చాంపియన్ షిప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



హైదరాబాద్‌లో జరిగిన ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్‌లో 7వ రోజు క్రీడా సంబరం తారా స్థాయికి చేరుకుందని ఎస్ఎఫ్ఏ గురువారం ఒక ప్రకటన పేర్కొంది. గచ్చిబౌలి స్టేడియంలో యోగాసన, క్యారమ్ అద్భుతంగా ప్రారంభమయ్యాయని, షాట్స్, షటింగ్ రేంజ్‌లో షటింగ్ పోటీ జరిగింది. ఎల్‌బి స్టేడియంలో ఫుట్‌బాల్ జరగగా బాస్కెట్‌బాల్, ఖోఖో, వాలీబాల్ గచ్చిబౌలి అవుట్‌డోర్ గ్రౌండ్స్‌లో జరిగాయి. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంను మరింతగా మంత్ర ముగ్ధులను చేయడం కొనసాగించింది. ప్రతి రోజు యోగా సనంతో ప్రారంభమై సంపూర్ణ ఆరోగ్యం, అంతర్గత శాంతి కోసం ఇది నిర్దేశించబడింది. దాదాపు 100 మంది దీనిలో పాల్గొన్నారు. వారి వశ్యత, సమతుల్యత, యోగాసన సాధన పట్ల అంకితభావాన్ని తొలి రోజున ప్రదర్శించారు. యు-17, యు-14 బాలురు యోగాసనాలో పోడియం స్థానాలను ఎంచుకుని, ఆరోగ్యకరమైన జీవనశైలి ఆవశ్యకతను నొక్కిచెప్పారు. మరింత సమాచారం కోసం, www.sfaplay.com ను సందర్శించండి.

తీవ్ర నిరాశలో బీజేవైఎం పూర్వ నగర అధ్యక్షులు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నం చేసిన బీజేవైఎం పూర్వ నగర అధ్యక్షులు ఎ.వినయ్ కుమార్ టికెట్ వేరే వారికి కేటాయించడంలో తీవ్రంగా నిరాశకు లోనైనట్టు ప్రధాన అనుచరులు తెలియజేశారు. టికెట్ కోసం గత నెల రోజులుగా ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేసినప్పటికీ కూడా, ఊహించని రీతిలో టికెట్ రాకపోవడంతో భవిష్యత్ కార్యాచరణ పై వ్యూహాత్మక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైతున్నట్లు సమాచారం. పార్టీ బలోపేతానికి చేసిన కృషికి గుర్తింపు దక్కలేదన్న నిరాశతో, ఇటీవల నియోజకవర్గ స్థాయిలో పద్మశాలి నేతలు కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డా. కె లక్ష్మణ్ ని కలిసి వినయ్ కుమార్‌కు టికెట్ కేటాయించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అయినా టికెట్ రాకపోవడం తో పద్మశాలి సంఘం నేతలు పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిసింది. త్వరలో ఆయన తన ముఖ్య అనుచరులు,పార్టీ నేతలతో సమీక్షించి ఒక నిర్ణయాన్ని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారని పార్టీ శ్రేణులు వివరించారు.



బోలక్ పూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. బోలక్ పూర్‌లోని ఇంద్ర నగర్ ,మహాత్మా నగర్, క్రిస్టఫర్ లైన్, బ్యాంకు కాలనీ, తదితర బస్తీల్లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్, అంజి యాదవ్, వాజిద్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళలకు పెదన్న సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్



పెద్దన్నగా మహిళలను ఆదుకుంటున్న ఘనత కేసీఆర్ దే అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. భోలక్ పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మహిళల సమావేశం జరిగింది. గురువారం గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు లు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళల కోసం కేసీఆర్ చేపట్టిన పథకాలు దేశంలో ఏ సీఎం చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహా, ఎక్కాల కన్న, మైనారిటీ రాష్ట్ర నాయకుడు షరీఫుద్దీన్, నాయకులు రెబ్బ రామారావు, జునేద్ బొగ్దాది, ఎ.శంకర్ గౌడ్, రహీమ్, పబ్బ కష్ణ, ఆర్.శ్రీని వాస్, మునావర్ చాంద్, మక్బూల్, జబ్బార్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

దళిత, గిరిజన బహుజన సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

● డాక్టర్ కోట నీలిమ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



దళిత గిరిజన సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, సనత్‌నగర్‌నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలోని అమీర్‌పేటడివిజన్ బాపూనగర్‌బస్తీ లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతి పట్టి ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తా మని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లా డుతూ, బాపునగర్‌బస్తీలో అనేక సమస్యలు ఉన్న స్థానిక నాయకులు విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ గిరిజన వాసుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇటీవల రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం బస్సు చార్జీలు పెంచి పేద వారికి అన్యాయం చేశారని, ఉచితంగా బస్సు లలో ప్రయా ణం చేయాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మహిళలు నిర్ణయించుకున్నార న్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో గిరిజన, దళిత జీవితాల్లో పెను మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తాం

● మంత్రి తలసాని శ్రీనివాస్

నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్రంలో 78 స్థానాలలో గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్‌లో గల సాంబమూర్తినగర్, ఆదయ్య, గ్యాస్ మండిలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. టకారా బస్తీలోని శాసనమండలి డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావుగౌడ్ ఇంటికి మంత్రి శ్రీనివాస్‌యాదవ్ తన కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్‌తో కలిసి ప్రచారంలో భాగంగా ఓటు వేయాలని అభ్యర్థించారు. మంత్రికి ఆదయ్యనగర్‌లో ప్రతి ఇంటి వద్ద శాలువాలు కప్పి, తిలకందిద్ది మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. మంత్రి మిత్రులు, సన్నిహితులు మంత్రిని శాలువాలతో సత్కరించి ఆలింగనం చేసుకొని తమ ప్రేమాభి మానాలను చాటుకున్నారు.ప్రచారంలో పలువురు ప్రజలు వ్యక్తిగత సమస్యలను మంత్రికి విన్నవించగా ఎన్నికల అనంతరం పరిష్కరించే బాధ్యత నాదేనంటూ హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రేటర్‌లోని అన్ని స్థానాలలో బీఆర్ఎస్ గెలుస్తుందని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక అభి. వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగాయ న్నారు. పభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పలు హామీలతో కూడిన మేనిఫెస్టో ను ముఖ్య మంత్రి చేతుల మీదుగా విడుదల చేసినట్లు తెలిపారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలే కా కుండా ఇవ్వని పథకాలు కూడా అనేకం అమలు చేసినట్లు తెలిపారు. ఆద య్యనగర్, సాంబ మూర్తినగర్‌లలో ప్రజల అవసరాలు, ఇబ్బం దులు తెలుసునని, వాటిని అన్నిం టిని పరిష్క రించానని చెప్పారు. గ్యాస్‌మండిలో వాలీబాల్ గ్రౌండ్ అభివృద్ధి,



ఆదయ్య నగర్‌లో డిజిటల్ లైబ్రరీ నిర్మాణం, రోడ్ల అభివృద్ధి వంటి అనేక పనులు చేపట్టినట్లు తెలిపారు. కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరిస్తామని తెలిపారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయ కులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాయకులు నాగు లు, రాములు, ఓదెల సత్యనారాయణ, హన్మంతరావు, జయరాజ్, మధు, ప్రమోద్, మహేష్ యాదవ్, మహేందర్, అశోక్ ఉన్నారు.

ఎల్వీ ప్రసాద్ నేత్ర సంస్థలో పిల్లలకు ప్రత్యేక రిసోర్స్ సెంటర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



దృష్టి సంబంధిత లోపాలతో ఇబ్బందులు, ఎన్నో సమస్యలనూ ఎదుర్కొంటున్న చిన్నారుల కోసం ఎల్వీ ప్రసాద్ నేత్ర సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు ప్రత్యేక రిసోర్స్ సెంటర్‌ను కొలంబస్ గ్లోబల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ కపిల్ మిశ్రాతో కలిసి బుధ వారం బంజారాహిల్స్ ప్రారంభించినట్లు డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారు ల జీవితాల్లో వెలుగులు నింపెందుకే కార్టికల్/ సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్మెంట్ (సీవీఐ) సమస్యలతో పోరాడుతున్న పిల్లల కోసం ఆస్పత్రిలో కొలంబస్ గ్లోబల్ సర్వీసెస్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ సహకారంతో ప్రత్యేక రిసోర్సు సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కపిల్ మిశ్రాలు మాట్లాడుతూ దృష్టి సంబంధిత లోపాలతో ఇబ్బందులు ఎన్నో సమస్యలనూ ఎదుర్కొంటున్న చిన్నారుల కోసం ఈ సెంటర్ పనిచేస్తుందని, (సీవీఐ) అనేది మెదడు ఆధారిత దృష్టి లోపంగా వారు తెలిపారు. ఈ సమస్య వల్ల దృష్టి లోపం ఉండదనీ దృశ్య సమాచారాన్ని విశ్లేషిం చుకొని, అర్థం చేసుకునే సామర్థ్యం మెదడు కోల్పోతుందనీ సూచించారు. ఎల్వీ పీఈఐ లోని ఇనిస్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ అధిపతి డాక్టర్ బ్యూలా క్రిస్టీ, ఎల్వీపీ ఈఈ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ గార్గ్, సీవీఐ ఉన్న పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తునదని, వారికి తోడ్పాడటం తమ ముందున్న లక్ష్యమని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

కంటోన్మెంట్ సీటు బీఆర్ఎస్‌దే

● భారీ మెజార్టీతో లాస్యనందిత గెలుపు ఖాయం : మంత్రి తలసాని

● లాస్యనందిత పాదయాత్రకు విశేష స్పందన

నవతెలంగాణ-కంటోన్మెంట్



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మంత్రి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎలక్షన్ ఇన్‌ఛార్జి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం కార్ఖానాలోని సాయన్న నివాసంలో కంటోన్మెంట్ గులాబీ శ్రేణులతో కీలక భేటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాస్యనందిత చేపట్టిన మొదటివిడత పాదయాత్రకు అద్భుత స్పందన లభించిందని, పాదయాత్రను దిగ్విజయం చేసిన కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులందరికీ మంత్రి తలసాని కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నుంచి మరింత ఉధృతంగా గులాబీ ప్రచారం కొనసాగు తుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితతో పాటు పార్టీ శ్రేణులంతా ఎక్కడి కక్కడ ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు. లాస్యనందితకు భారీ మెజార్టీ తీసుకురావాలని మంత్రి తలసాని చెప్పారు బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ఈనెల 9న నామినేషన్ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి నియోజక వర్గం నుంచి అందరూ హాజరు కావాలని కోరారు. దీపావళి తర్వాత ప్రతి వార్డులోనూ పార్టీ ఆఫీసులను ప్రారంభిస్తామన్నారు. దీపా వళి తర్వాత క్యాంపెయిన్ జెట్ స్పీడ్‌లో ఊపందుకుంటుందని చెప్పారు. కంటో న్మెంట్‌లో ఒకప్పుడు తీవ్రంగా ఉన్న తాగు నీటి సమస్యను సాయన్న పరిష్కరించారని గుర్తు చేశారు. సమావేశంలోలో కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎలక్షన్ ఇన్‌ఛార్జి, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మెన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోక నాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూపహరి, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్, పలు వార్డుల అధ్య క్షులు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, మహిళా నేతలు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్

మానవతారాయ్‌కి కేటాయించాలి



● ఓయూ జేఏసీ నేతల డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

గత 23 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్‌యుఐలో పనిచేస్తూ, యువజన కాంగ్రెస్‌లలో 9ఏండ్లుగా టీపీసీస అధికార ప్రతినిధిగా,రెండోసారి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కొన సాగుతూ తన జీవిత సర్వస్వాన్ని కాంగ్రెస్ పార్టీ కోసం త్యాగం చేసిన కోటూరి మానవతరాయ్‌కి సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని ఓయూ జేఏసీ నిరుద్యోగ జేఏసీ నేతలు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతారాయ్ కి టికెట్ కేటాయిస్తే రాష్ట్రంలో ఉన్న 30 లక్షల పైచిలుకు నిరుద్యోగులకు న్యాయం చేసినట్లేనని, నిరుద్యోగులంతా కలిసి మానవతారాయ్‌ని గెలిపించుకొని తీరతామని జేఏసీ నేతలు వెల్లడించారు. గతంలో పలుమార్లు రాహుల్ గాంధీ ఓయూ ఉద్యమ నేతలకు అసెంబ్లీ టికెట్లు ఇస్తా అన్న హామీని ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో నిలబెట్టుకోవాలని జేఏసీ నేతలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నేతలు కొప్పుల ప్రతాప్ రెడ్డి బైరి నాగరాజుగౌడ్, కొమిరే రామచంద్ర యాదవ్, మూడవత్ బిక్షపతి నాయక్, బాణాల నగేష్, ఓయూ ఎన్ఎస్‌యు ఐ వెంకట్ నాయక్,నిరుద్యోగ జేఏసీ నాయకులు మరల పురం శ్రీనివాస్, ప్రకాష్ సందీప్ పాల్గొన్నారు.

తుమ్మ కృష్ణరావు గొప్ప అడ్మినిస్ట్రేటర్

● ఆయన అందరి వాడు : మాజీ వీసీ ప్రొరామ చంద్రం

● ఘనంగా వీడ్కోలు సభ

నవతెలంగాణ-ఓయూ



ప్రొ.తుమ్మ కృష్ణరావు గొప్ప అడ్మినిస్ట్రేటర్‌రని, విద్యార్థుల, ఉద్యోగుల నేస్తం అని ఓయూ మాజీ వీసీ ప్రొ.శిరందాస్ రామచంద్ర అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్, ఓయూ మాజీ ఓఎస్డీ ప్రొ తుమ్మ కృష్ణరావు పదవీ విరమణ సభను ఫిలాసఫీ విభాగం విద్యా ర్థుల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న మహాత్మా గాంధీ వీసీ ప్రొచోల్లేటి గోపాల్‌రెడ్డి, పాలమూరు యూనివర్సి టీ వీసీ ప్రొ.లక్ష్మి కాంత్ రాథోడ్‌లు పాల్గొని మాట్లాడారు. ఓయూలోనే పుట్టిపెరిగి, ఎన్ఎస్ యుఐ నేతగా, ప్రొపెస ర్‌గా వివిధ అకడమిక్ పదవులకు వన్నె తెచ్చా రని, ప్రధానంగా యూనివర్సిటీ భూముల సంరక్షణ విషయంలో ప్రత్యేక కృషి చేసిన వ్యక్తులలో ఒకరు అన్నారు. కార్యక్రమంలో శాతవాహన యూని వర్సిటీ వీసీ ప్రొ సంకశాల మల్లేశం, హెడ్ డా.సీహెచ్.వంశిధర్, ప్రొ.బీడీ లావోటీ, భారత్ విద్యా సంస్థల చైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, ఔటా అధ్యక్షుడు ప్రొ.మనోహర్, కంట్రో లర్ ప్రొరాములు తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు.

మయూరికి ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్‌కు చెందిన డి.మయూరికి ఓయూ డాక్టరేట్ లభించిందని ఓయూ ప్రొఫెసర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విభాగంలో, ప్రొఫెసర్ చంద్రిక పర్యవేక్షణలో హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అందించింది. మూడు రోజు ల క్రితం జరిగిన ఓయూ 83వ స్నాతకోత్సవంలో మయూరి డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మయూరి మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ చంద్రికకు, అధ్యాపకులకు, కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ వెంగల్‌రావు నగర్ డివిజన్‌లోని యాదగిరినగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బంటి యాదవ్ అధ్వర్యంలో 50 మంది యూత్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాగంటి గోపీనాథ్ వారందరికీ బీఆర్ఎస్ కండు వాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు, రామ కృష్ణ, వేణు, చిన్న రమేష్, శ్యామ్‌రావు, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, సత్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో పద్మారావుగౌడ్‌కు బ్రహ్మరథం పట్టిన స్థానికులు

- ప్రచారంలో అడుగడుగునా పజ్జన్నకు ఘన స్వాగతం



నవతెలంగాణ-ఓయూ

కాగితాలకే పరిమితమైన ఎన్నో ప్రాజెక్టులను చేపట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, ఈ ఎన్నికల్లో గెలిపిస్తే రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకు మరింత ప్రయోజనకరిగా నిలు స్తామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తీగుల్ల పద్మారావు గౌడ్ గురువారం అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి తో కలిసి అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకొని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. అడ్డగుట్ట ఏసెక్షన్, శాస్త్రి నగర్, బీసెక్షన్, వెంకట్‌నగర్, సాయినగర్, ఇందిరాలక్ష్మినగర్, తుకారంగేటు తదితర ప్రాం తాల్లో పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ కు స్థానికులు ఘనంగా స్వాగతం పలకడంతో పాటు ఎన్నికల్లో తమ మద్దతును ప్రకటిం చారు. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , బీఆర్ఎస్ యువ నేత రామేశ్వర్ గౌడ్, త్రినేత్రగౌడ్, బీఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతేశోభన్‌రెడ్డి, పార్టీసీనియర్ నాయకులు అడ్డగుట్ట డివిజన్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోపీనాథ్ పాదయాత్ర



- ప్రతీ ఇంటి వద్ద స్వాగతించిన మహిళలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ వెంగల్ రావు నగర్ డివిజన్ పరిధిలో యాదగిరినగర్‌లో, వివిధ గల్లీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గురు వారం బైక్‌తో ర్యాలీ చేస్తు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి, కొత్తగా ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలు గురించి అందరికి వివ రిస్తు ముందుకు కదిలారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు హారతి పట్టి ఆహ్వానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికీ డివిజన్‌లోని ప్రజలు అందరు పూర్తి మద్ధతు తెలుపుతు ప్రతి గడప నీరాజనాలుతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు, రామకృష్ణ,వేణు, చిన్న రమేష్,శ్యామ్‌రావు, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్,సత్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు వేతనాలను సమయానికి ఇవ్వాలి

- కార్పొరేటర్ విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని (సోమాజిగూడ డివిజన్) అమీర్‌పేట్ మార్కెట్లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి పి విజయరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సదా మీ సేవలో నేను అనే నినాదంతో ఖైరతాబాద్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజలను కలిశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారనీ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం రెండు పర్యాయాల్లో (10 పది సంవత్సరాలలో) రాష్ట్రా ప్రజలను తాగు బోతులుగా తయారు చేశారని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి తగిన గుణపాఠం చెప్పాలని చెప్పాలని కోరారు. పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్య క్షులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

20 మంది అభ్యర్థులతో మొదటి జాబితా విడుదల చేసిన 'బీసీవై' పార్టీ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

తెలంగాణ ఎన్నికల బరిలో దిగేందుకు భారత చైతన్య యువజన (బీసీవై) సమా యత్త మైనట్లు ఆ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆ పార్టీ 20మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. అనంతరం ఆ పార్టీ అధినేత కొద్ది రోజుల క్రితమే తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభించిన సమయంలో నవంబర్ 1వ తేదీన పార్టీ మేనిఫెస్టో, అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. గత వారం రోజు లుగా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు నిర్వహించిన రామచంద్ర యాదవ్ ఇవేళ 20 మందితో తొలి జాబితాను విడుదల చేశారు.

తొలి జాబితాలో టికెట్లు దక్కించుకున్న నేతలు వీరే

కొల్లాపూర్ అభ్యర్థిగా కాటమోని తిరుపతమ్మ, కార్వాన్ అభ్యర్థిగా ఏను ముల రమ్యశ్రీ యాదవ్, కుత్బు ల్లాపూర్ అభ్యర్థిగా కే.మంజుల తారెడ్డి, మేడ్చల్ అభ్యర్థిగా ఓరుగంటి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం అభ్యర్థిగా కవడగాని శ్రీనివాస్ యాదవ్, మిర్యాలగూడ అభ్యర్థిగా బొడ్డు వెంకన్న యాదవ్, ఆది లాబాద్ అభ్యర్థిగా గుడిపెల్లి గణేష్, వరంగల్లు వెస్ట్ అభ్యర్థిగా సాయిని రవీ ందర్, జడ్చర్ల అభ్యర్థిగా పిల్లెల శ్రీకాంత్, హుూ జూరాబాద్ అభ్యర్థిగా బావు తిరుపతియాదవ్, సంగారెడ్డి అభ్యర్థిగా కొవ్వూరి సత్యనారాయణ గౌడ్, మంచిర్యాల అభ్యర్థిగా రామగిరి శ్రీపతి, ఆందోల్ అభ్యర్థిగా యర్రారమ్ దేవ దాస్, సికింద్రాబాద్ అభ్యర్థిగా పన్నీర్ మోహన్ రాజు, జుక్కల్ అభ్యర్థిగా జీ.రాజశేఖర్, మునుగోడు అభ్యర్థిగా అచ్చన శ్రీనివాసులు, గోషమహల్



అభ్యర్థిగా మేకల వివేక్ యాదవ్, మహబూబ్ నగర్ అభ్యర్థిగా తిప్పా కృష్ణ ముదిరాజ్. పరకాల అభ్యర్థిగా అబ్బిడి బుచ్చిరెడ్డి, రాజేంద్రనగర్ అభ్యర్థిగా వి.చంద్రశేఖర్ గౌడ్ లను ఎంపిక చేసినట్లు పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ను పక్రటించినట్లు ఈ సందర్భంగా తెలిపారు

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కృషి

- హైదరాబాద్ జిల్లా టీపీసీసీ క్యాంపియన్ కమిటీ కో-ఆర్డినేటర్‌గా శ్రీరాం శివకుమార్




నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించిన బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపి కాంగ్రెస్ జెండా ఎగురస్తామని హైదరాబాద్ జిల్లా టీపీసీసీ ప్రచార కమిటి కోఆర్డినేటర్ శ్రీరాం శివకుమార్ పేర్కొన్నారు. ఇటీవల శ్రీరాం శివకుమార్ జిల్లా టీపీసీసీ హైదరాబాద్ ప్రచార కమిటి కో-ఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా గురువారం తార్నాకలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పోలిటికల్ జేఏసీ జిల్లా చైర్మెన్‌గా 2001 నుంచి తెలంగాణ ఉద్యమంతో పాటు వలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టానని, తాను చేసిన సేవలను గుర్తించి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్ తనకు టీపీసీసీ కమిటీ కోఆర్డినేటర్‌గా, నియమించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను విస్మరించిన బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ప్రజలు ఒడగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, రాబోయేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ సందర్భంగా శివ కుమార్‌ను ఘనంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు రాంలాల్, కిషోర్ యాదవ్, వంగ ఉపేందర్, బెల్లం కొండ మణయ్య, సుధాకర్, వెంకట్, టి.కిషన్, రాంరాజ్ ,డా.సత్యం, విష్ణు వర్ధన్, మోహన్, సతీష్, శ్రీనివాస్, వెంకటేష్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

ఓరల్ ఇన్సులిన్‌తో మధుమేహానికి చెక్ పెట్టే అవకాశం

- డాక్టర్ కోటేశ్వరరావు
- 2026 లోగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి





నవతెలంగాణ-బంజారా హిల్స్

ఓరల్ ఇన్సులిన్‌తో మధుమేహానికి చెక్ పెట్టే అవకాశం ఉందని, ఈ ఇన్సులిన్‌ను 2026 లోగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని నీడిల్ ఫ్రీ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ కోటే శ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా గుర వారం బంజారాహిల్స్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంజక్షన్ అవసరం లేకుండా ముక్కు, నోటి ద్వారా ఇన్సులిన్‌ను స్ప్రే చేసి శరీరంలోకి పంపించవచ్చని, ఈ ఓరల్ ఇన్సులిన్‌తో లాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవన్నారు. ఓరల్ ఇన్సులిన్ విధానంపై కొన్నేండ్లుగా వివిధ సంస్థలు ప్రయోగాలు చేస్తున్నా విఫ లమవుతున్నాయని, టాన్స న్ బయోటెక్ లిమి టెడ్‌కు అనుబంధంగా ఏర్పడిన నీడిల్ ఫ్రీ టెక్నాల జీస్ సం స్థ మధుమేహం, కేన్సర్ఫోన్ కేన్సర్, ఆల్జీమర్ లాంటి చికిత్సలకు ఇంజక్షన్ల రూ పంలో మందులు అందిస్తో ందన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం నోరు, ముక్కు ద్వారా మందును స్ప్రే చేసే సాంకేతికతపై పరిశోధనను రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించామని తెలిపారు. ఓరల్ ఇన్సులిన్‌ను కొన్ని నెలల క్రితం పాల మూర్ బయోసైన్సెస్ కుక్కలపై నిర్వహించిన అధ్యయనంలో అద్భుత ఫలి తాలు వచ్చాయని, ఇంజక్షన్‌తో పోలిస్తే 90 శాతం సానుకూలత కనిపించిందన్నారు. సమా వేశంలో నీడిల్ ఫ్రీ సంస్థ డైరెక్టర్లు సీపే విశ్వనాథ్ తోష్నివాల్, డాక్టర్ జితేంద్ర అంబర్గ్ భాగస్వాములయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన



- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల గ్రామంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఆరకటిక సంఘం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విజయానికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని కుల సంఘాలకు ప్రభుత్వం చేపట్టే అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తూ సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ ఆరెకటిక సంఘం సభ్యులు మాట్లాడుతూ.. మా సంఘ సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే వివేకానంద్‌కే తమ పూర్తి మద్దతు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంఘం సంయుక్త కార్యదర్శి బన్సీలాల్ మోహన్, సంఘ సభ్యులు మనోజ్, సుభాష్, మోహన్ లాల్, పండర్, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో కబ్జాల జాతర



- **సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, నాయకులు, అధికారులు ఎన్నికల హడావుడిలో ఉంటే ఇదే అదను చూసుకొని కుత్బుల్లాపూర్ కబ్జాదారులు దర్జాగా కబ్జాచేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల జాతర కొనసాగుతుంటే కుత్బుల్లాపూర్‌లో మాత్రం కబ్జాల జాతర జరుగుతుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. కావున కలెక్టర్ దృష్టి పెట్టి కబ్జాలను ఆపాలని కలెక్టర్ కి సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇన్ని రోజులు జరిగిన కబ్జా ఒకెత్తు అయితే ఇప్పుడు జరుగుతున్న కబ్జాలు ఇంకో ఎత్తని, ఇప్పుడు కబ్జాలో కొత్త ప్రాంతం, కొత్త వ్యక్తులు వచ్చారని ప్రభుత్వ స్థలం మాదంటే, మాది అని వందలాది మంది అమాయకులను డబ్బులు చెల్లించారని, రెవెన్యూ, పోలీస్ అధికారులను అప్రమత్తం చేసి కబ్జాలను ఆపి, ఘర్షణలు చెలరేగకుండా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా కబ్జాలు జరిగే ప్రాంతంలో కొత్త వ్యక్తులు వెళ్ళితే,వారు సందేహంగా ఫోటోలు తీసుకుంటుంటే అక్కడి కబ్జాదారులు వారి పై దాడి కూడా చేస్తున్నారని, తిరిగి కబ్జాదారులు వారి పైనే కేస్ వేస్తామని బయపెట్టిస్తున్నారని కబ్జాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

కృష్ణారావుకు మద్దతు తెలిపిన రాయలసీమ, ఆంధ్ర కుటుంబాలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో గురువారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతానికి చెందిన 100 కుటుంబాలు కృష్ణారావుకు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు. అలాగే కూకట్‌పల్లి నియోజకవర్గం రెయిన్‌బో విస్తాలో నివసిస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన పంజాబ్ ,మహారాష్ట్ర, బీహార్ మొదలగువారు ఎమ్మెల్యేని కలిసి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ హైదరాబాద్ మహానగరానికి అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి తీసుకొచ్చారని ఇటువంటి నాయకులు మనకి ఉండడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు. చేరిన వారిలో సురేష్ రెడ్డి, మాధవరెడ్డి, రత్నకర్ రెడ్డి అంజిరెడ్డి, ఫణిందర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం



- **కె. ఎం. ప్రతాప్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసి అధ్యక్షులు,పెద్దలు, కె.యం. ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని, పలు కాలనీలా, బస్తీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బిజిలి కృష్ణ, శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్ ముదిరాజ్, నక్క ప్రకాష్, మహమ్మద్ పాషా, నక్క శ్రీనివాస్ గౌడ్, అజయ్, ధోనే మురళి ధర్మరావు, శంకర్, మంజుల, దేవేంద్రమ్మ చేరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రచనోళ లక్ష్మి, ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి



- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీఎం కేసీఆర్ అమలు పరిచిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కమిటీ హాల్లో బాలాజీ నగర్, కేపీహెచ్‌బీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్ రావు, పగుడాల శిరీష బాబురావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలాజీ నగర్, కేపీహెచ్‌బీ డివిజన్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు ఉన్నారని, వారంతా కూడా ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఎలా ఉంటుందనే అపోహలో ఉండే వారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ పరిస్థితి లేకుండా అందరం తెలంగాణ బిడ్డలే అనే భావన తీసుకు వచ్చారన్నారు. నేడు హైద్రాబాద్ మహా నగరం శాంతి భద్రతలకు నిలయంగా మారి పెట్టుబడులకు స్వర్గ దామంలా మారిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్నికలు రాగానే ఎన్నో ఏండ్లుగా స్థానికంగా పనిచేసే నాయకులను కార్యకర్తలను వదిలి పారా సూట్ నాయకులను తీసుకు వచ్చి నమ్ముకున్న వారిని అన్యాయం చేసే గొప్ప పార్టీలు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడంతో పాటు ఒక పక్క అభివృద్ధితో ముందుకెళు న్నామన్నారు. కేపీహెచ్‌బీలో అనేక పార్కులు, ఇండోర్ స్టేడియంలు, క్రీడా మైదానాలు వంటివి నిర్మించి వాటికి స్వాతంత్ర సమర యోధులు పేర్లు పెట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంగళరావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రభాకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సుపరిపాలనతో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి



- **ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుపరిపాలనతో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ పరిధి ఐడీపీఎల్ ,వైఎంఎస్ కాలనీలోని వై.ఎం.ఎస్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన" ప్రజా ఆశీర్వాద సభ" కార్యక్రమానికి ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ రషీద్, డివిజన్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సేవకుడిలా పనిచేసే గొప్ప నాయకుడని కొనియాడారు. హ్యాట్రిక్ సీఎంగా చూడడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు, కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతులను చేయాలని డివిజన్‌లోని యువకులు, మహిళలను సమన్వయంతో పనిచేయాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ డివిజన్లో చేపట్టిన అభివృద్ధిని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మూడవసారి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కన్నెకంటి మల్లేష్, మక్బుద్ అలీ, చింతల్ అశోక్, బీసు వెంకటేష్ గౌడ్, డి. కృష్ణమూర్తి, సంజయ్, ప్రభాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ని గెలిపించి సోనియా, రాహుల్‌కు గిఫ్ట్‌గా ఇస్తాం



- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్ అంజయ్య నగర్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ బోయినపల్లిలో ఆంజనేయ స్వామీ గుడిలో పూజలు చేసి ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లి సోనియాగాంధీ తెలంగాణ ప్రజల కష్టాలను గుర్తించి ఏందరో అమరుల త్యాగలను చూసి తెలంగాణలో ఇకపై ఎవరూ అమరులు కాకూడదని గొప్పగా ఆలోచన చేసి మనకు తెలంగాణ రాష్ట్రాన్ని గిఫ్ట్‌గా ఇచ్చింది. తెలంగాణ ప్రజలు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు 6 గ్యారెంటీ పథకాలను ఇస్తూ, నన్ను కూకట్‌పల్లి నియోజకవర్గానికి పంపించారని నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ నియోజకవర్గాన్ని గెలిచి సోనియ, రాహుల్ గాంధీలకు గిఫ్ట్‌గా ఇవ్వాలని కోరారు. కాలనీ వాసులతో కలిసి ఇంటింటికి 6 పథకాలు గురించి ప్రచారం చేస్తూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు యాదగిరి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, యూత్ నాయకులు కిరణ్ గౌడ్, ఆనంద్, అరుణ్ దీప్ రెడ్డి, శ్రీను, శానుషు, విజయకాంత్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి, ఏఐసీసీ అధికార ప్రతినిధి షామా మహమ్మద్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డి బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం, రైతుల సమస్యల గురించి చర్చించారు. రాబోయే ఎన్నికలలో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ప్రజలకు ఎంతో అవసరమని, ఈసారి కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేసారు. నవతెలంగాణ-బాలానగర్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

20,000 దాటిన బ్లడ్ డోనర్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 20,250 మంది రక్తదాతల నుండి స్వచ్ఛందంగా నిమ్స్ బ్లడ్ బ్యాంక్ రక్తం స్వీకరించింది. ఈ స్వీకరించిన రక్తాన్ని పేదలకు బయట హాస్పిటల్ లో డెంగు జ్వరాలు, ఇతర జబ్బులతో బాధపడుతున్న రోగులకు, డయాలసిస్ రోగులకు డోనర్స్ లేకుండానే అందించనున్నారు. ఇంత పెద్ద ఎత్తున డొనేషన్స్ స్వీకరించి పేదలకు అందించడంలో బ్లడ్ బ్యాంక్ హెచ్ ఓ డి డాక్టర్ శాంతిని, సిబ్బందిని డైరెక్టర్ నగరి బీరప్ప అభినందించారు.

కార్మికుల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు సీఎం కేసీఆర్



- టూవీలర్ మెకానిక్స్ అసోసియేషనన్లు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గురువారం జీడిమెట్ల గ్రామంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్, కొంపల్లి మున్సిపాలిటీ కేడీబీఎం టూవీలర్ల మెకానిక్ అసోసియేషన్, సుచిత్ర కొంపల్లి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్, సూరారం టు వీలర్స్ మెకానిక్ అసోసియేషన్, రాయల్ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్, కుత్బుల్లాపూర్ టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి తమ పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ బీఆర్ఎస్ అన్నారు. వారి సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ టు వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు షాదుల్లా, సూరారం టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్, రాయల్ టు వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఫరీద్, షాపూర్ నగర్ టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు పరమేష్, కే.డి.బి.ఎం టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. ఖాదీర్, సుచిత్ర కొంపల్లి టూవీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. పాండు రంగారావు వారి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే మల్కాజిగిరిని అభివృద్ధి చేస్తా



- ఎమ్మెల్యే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్


వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తనను గెలిపిస్తే మల్కాజిగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే, మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్‌లోని పలు కాలనీలలో పర్యటించారు. లోతుకుంట, ఆదర్శనగర్, సాయి నగర్ కాలనీ, వెంకటాపురంలలో పర్యటించి కాలనీవాసులను కలిసి తనకు మద్దతు ఇచ్చి చేతి గుర్తు కు ఓటు వేసి 'కాంగ్రె స్'ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోనికి రాగానే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని, ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, కృష్ణ గౌడ్, కిట్టు, బల్వంత్ రెడ్డి, ఉదయ్, సాయి కుమార్, మల్లెల శివ, రఘు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మంచికి, చెడుకి మధ్య యుద్ధం

(మెదటి పేజీ తరువాయి)

హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అందరూ నా బిడ్డలు అని భావించే గొప్ప నాయకులు కేసీఆర్, మర్రి రాజశేఖర్ రెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారని తెలిపారు. అనంతరం కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మంచి మనసు ఉన్నా రాముడి లాంటి మనిషి మర్రి రాజశేఖర్ రెడ్డినీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మర్రి మాట్లాడుతూ ఎల్ల వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అదే విధంగా నియోజక వర్గాన్ని మోడల్ మల్కాజిగిరిగా తీర్చిదిద్దుత అని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందేలా భాధ్యత తీసుకుంటా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎన్నికల ఇన్‌చార్జీ, ఎమ్మెల్సీ శ్రీ శంభీపూర్ రాజు గారు, MBC చైర్మెన్ నంది కంటి శ్రీధర్ సీనియర్ నాయకులు మల్కాజిగిరి సర్కిల్ BRS పార్టీ ఎన్నికల ఇన్‌చార్జీ జితేందర్ రెడ్డి, బద్ధం పరశురాం రెడ్డి, కార్పొరేటర్లు, సునీత రాము యాదవ్, మీన ఉపేందర్ రెడ్డి, విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి , సబితా అనిల్ కిషోర్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మూరుగేశ్ ఆకుల నర్సింగ్ రావు, జేఏసీ వెంకన్న సీనియర్ నాయకులు అమీనొద్దీన్ డోలి రమేష్, వరావుల అంజయ్య, ఖలీల్, ఢిల్లీ పరమేష్,యోగానంద, పవన్ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలు బేఖాతారు చేస్తూ అంతస్తుల నిర్మాణం కొనసాగింపు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 87 ఆశి బాల నర్సమ్మ భర్త లచ్చయ్యలకు చెందిన వారి స్థలంలో ఇటీవల ఓ వ్యక్తి కొంతమందితో దౌర్జన్యంగా స్థలం కబ్జా చేస్తూ, మండల రెవెన్యూ అధికారులను, మరోవైపు నిజాంపేట్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ కార్యాలయ అధికారుల అండదండలతో దౌర్జన్యంగా కబ్జా చేశారని ఆరోపణలు వస్తున్నాయి. బాల నరసమ్మకు చెందిన అట్టి స్థలంలో ఏకంగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టడంతో బాధితురాలు ఇప్పటికే అన్ని కార్యాలయాల అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. అధికారులు అక్రమ నిర్మాణ దారుడికి సహకరిస్తున్నందు వల్లనే యదేచ్ఛగా మా స్థలంలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారన్నారు. కోట్ల రూపాయలకు చెందిన స్థలంలో కబ్జా నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కబ్జాదారుడుపై కోర్టుకు డబ్ల్యూపీ 13170 ఆఫ్2023 తో కేసుకు సైతం వెళ్లడం జరిగిందని తెలిపారు. అట్టి స్థలంలో నిర్మాణాలు చేపట్టరాదని సదరు న్యాయస్థానం తీర్పు ఇచ్చిన కబ్జా కబ్జాదారుడు కోర్టు ఆదేశాలు బేఖాతర్ చేస్తూ ప్రభుత్వ అధికారులను మభ్యపెట్టి ఇష్టానుసారంగా పనులు కొనసాగిస్తూన్నారని తెలిసింది. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమని, చర్యలు తీసుకోవలసిన అధికారులు కబ్జాదారుడికి వత్తాసు పలుకుతున్నారని, బాధితురాలు బాలనరసమ్మ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని, కబ్జా చేసిన స్థలంలో భవన నిర్మాణంతో పాటు కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్న అక్రమ దారుడు పై అధికారులు చర్యలు చేపట్టాలని గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తూ బాధితురాలు బాల నరసమ్మ తెలిపారు.

'సంగం' పేరుతో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ఎఫ్ఈఐ విద్యా సంస్థల అనుబంధ శాఖల నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎఫ్ఈఐ విద్యా సంస్థల అనుబంధ శాఖలు క్రీక్ ప్లానెట్ సీడ్స్ మార్స్, సీడ్స్ యురేనస్, సీడ్స్ ఏరియన్, సీనియర్ సీడ్స్ చందానగర్ పిజెఆర్ స్టేడియంలో 'సంగం' అనే పేరు తో పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ ఎస్ ఆర్ ఏ వైస్ ప్రెసిడెంట్, సైకాలజిస్ట్ డా. గౌతవరం చెంగల కవిత పాల్గొన్నారు. ఎఫ్ఈఐ విద్యా సంస్థల చెర్మెన్ బొల్లినేని శీనయ్య, వైస్ చైర్మెన్ టి. పాండురంగా చారి, ఫౌండర్ అండ్ మేనజింగ్ డైరెక్టర్ ఈడుపుగంటి నరేంద్ర ప్రసాద్, ఎఫ్ఈఐ విద్యా సంస్థల అకాడమిక్ హెడ్ డా. జయశ్రీ నాయర్, సీడ్స్ మార్స్, సీడ్స్ యురేనస్, సీడ్స్ ఏరియన్, సీనియర్ సీడ్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోని షా, షణ్ముగవల్లి అనిశెట్టి, నాగవల్లి భాగవతుల, కె. డామరిస్ తదితరులు పాల్గొన్నారు. కాస్మిక్ లామ్ బె గస్' అనే థీం అనగా (అంతరిక్షయానం) థీం ఆధారంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రతిభను తిలకించటానికి భారీగా తరలివచ్చారు. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆకర్షితులయ్యారు.



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా బీఆర్ఎస్ జెండా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ. వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి నగర్ ప్రాంతంలోని టెక్నో కంపెనీ వద్ద టీఆర్ఎస్ ఉద్యమ నాయకులు కాపా సుబ్బారెడ్డి అధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన "ఆత్మీయ సమ్మేళన సభ"కు ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య , వివిధ కాలనీల ,బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, మహిళ నాయకురాళ్ళు, బీఆర్ఎస్. పార్టీ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ హరీశ్‌రావు , మల్లారెడ్డితో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . నవతెలంగాణ-దుండిగల్

c m y k

కాంగ్రెస్‌తోనే జనం మెచ్చే పాలన : నర్సింహులు యాదవ్



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే జనం మెచ్చే పాలన వస్తుందని మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు రాజేష్, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కిసరి నర్సింహులు, బాలనర్సయ్య, లక్ష్మణ్, గోపి, మురళీగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అవినీతి రహిత పాలన



- మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి
- వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలి
- ఘట్కేసర్ మున్సిపాల్టీలో బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ

నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్‌తోనే అవినీతి రహిత పాలన సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ తన అనుచరులతో కలిసి గురువారం ఆర్యవైశ్య ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అవినీతి పాలన అంతమొందించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. ప్రజల కండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే ఆకాంక్ష కన్పిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు మహేష్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాలుయాదవ్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, భాను, ప్రకాష్, అనిత, మచ్చేందర్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లేష్, నరేష్, రాజబోయిన యాదగిరి యాదవ్, వెంకటయ్య 9వ వార్డు అధ్యక్షుడు వెంకటయ్య, ఆంజనేయులు, రామకృష్ణ, శశిధర్, రవీందర్, గోపాల్ గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు, ప్రజాప్రతినిధులు, కంటెస్టెడ్ యూత్ కాంగ్రెస్, మహిళా, ఎస్టీసెల్, బీసీ సెల్, ఎస్టీసెల్ నాయకులు పాల్గొన్నారు

13 ఏండ్ల బాలికకు కాలి ఎముకలో క్యాన్సర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఆమె అభం శుభం ఎరుగని 13 ఏళ్ల బాలి కకు క్యాన్సర్ సోకింది. అది కూడా కాలి ఎముకకు సంబంధించిన ఆస్టియోసర్కోమా అనే రకం క్యాన్సర్. తమ పాప కాలిలో సమస్య ఉందని గుర్తించగానే ఆ తల్లిదండ్రులు వెంటనే నగరం లోని అమోర్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆస్పత్రి లో ఉన్న ఆర్థో అంకాలజీ నిపుణుడు డాక్టర్ కిషోర్ బి.రెడ్డి ఆమెను పరీక్షించి బయాప్సీ చేయించారు. ఫలితాలు నాలుగైదు రోజుల్లోనే రావడంతో వెంటనే చికిత్స మొదలుపెట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. "నగరంలో గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తమ కుమార్తె కాలినడకలో ఏదో తేడా ఉందని గుర్తించి ఆస్పత్రి తీసుకొచ్చారు. బాలికను పరీక్షించి కాలి ఎముకకు కేన్సర్ సోకిందన్న అనుమానంతో బయాప్సీ చేయించి, ఫలితం రాగానే ఆమెకు ముందుగా మూడు సైకిల్స్ కీమోథెరపీ ఇచ్చి, తర్వాత శస్త్రచికిత్స చేశాం. అందులో భాగంగా పాడైన కాలి ఎముకను పూర్తిగా తొలగించి, దాని స్థానంలో జర్మనీ నుంచి తెప్పించిన కృత్రిమ ఎముకను అమర్చాం. తర్వాత మళ్లీ కీమోథెరపీ సెషన్లు మొదలుపెట్టాం. ఈ తరహా కేన్సర్ 20 ఏళ్లలోపు వారికే వస్తుంది. సాగే గుణం ఉన్న కృత్రిమ ఎముకలు ఉంటాయి గానీ, వాటి ఖరీదు బాగా ఎక్కువ. అందుకే కొంత గ్యాప్ ఉంచి సాధారణ కృత్రిమ ఎముకను అమర్చాం. చికిత్స పూర్తయ్యాక ఆ పాప ఎంచక్కా నడవచ్చు, జాగింగ్ కూడా చేయొచ్చు. ఇప్పుడు అమర్చిన ఎముక దాదాపు 20 ఏళ్లు బాగా పనిచేస్తుంది. ఈ కేసులో తల్లిదండ్రులు సమయం వృథా చేయలేదు. నేరుగా ఆస్పత్రికి వచ్చారు, పరీక్షించాం, ఫలితం రాగానే ఒక్క వెంటనే చికిత్స మొదలుపెట్టాం. అని డాక్టర్ కిశోర్ బి.రెడ్డి వివరించారు.

వజ్రేష్ యాదవ్ ఇంటింటి ప్రచారం



- ప్రజలకు ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడుచింతలపల్లి మండలం ఉద్ధమర్రి, కేశవాపూర్ గ్రామాల్లో గురువారం సాయంత్రం మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం వారాంతపు సంతలో కూరగాయల వ్యాపారులతో పాటు రెండు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఎంసీపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లారెడ్డి ఆటలు ఇకపై సాగవు



- జవహర్‌నగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని మల్లారెడ్డి ఆటలు ఈ ఎన్నికల్లో సాగనివ్వబోమని కాంగ్రెస్ జవహర్‌నగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ అన్నారు.గురువారం కార్పొరేషన్‌లోని 12, 13వ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన 100మంది కార్యకర్తలు అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. మల్లారెడ్డికి కబ్జాలపైనే ద్యాస ఉందని, ప్రజలకు సేవ చేయాలని సోయి లేదని ఎద్దేవా చేశారు. జవహరనగర్‌లో భూగర్భ డ్రయినేజీలు వేస్తే ఔట్లెల్లు లేక మురుగునీరు ఇండ్లలోకి వస్తుందన్నారు. 100 పడకల ఆస్పత్రి ఊసేలేదని, ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో వజ్రేష్‌యాదవ్ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు వినయకుమార్, రావుల ఐలయ్య, మల్లేషాచారి, మూర్తి, వెంకటాచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి..అభివృద్ధి చేస్తాం



- తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలి
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ ని ఆదరిస్తే అభివృద్ధి చేస్తామని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం కీసర మండలంలోని కరీంగూడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నేతలు గ్రామాధ్యక్షుడు ఇందిరాల నర్సింహారెడ్డి, గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, సింగిరెడ్డి రాంరెడ్డి ల ఆధ్వర్యంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో సింగిరెడ్డి హరిప్రసాద్‌రెడ్డి, కౌకుట్ల అంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకన్న, సోమని ఐలయ్య, దేశం సత్యనారాయణ, అర్షనపల్లి జగదీశ్, ప్రభాకర్, బాలకృష్ణ ముదిరాజ్, జిన్నా సత్యనారాయణ, వెంకటేష్, సాయికిరణ్, హేమంత్, పెంటరెడ్డి, జంగయ్య, బాలమల్లేష్, దాసుగౌడ్, బాలరాజ్ గౌడ్, సాయినాథ్ గౌడ్, శివ, సోహెల్, విగ్నేష్, షాదుల్, శివ,మహేష్, విజయ్, కిరణ్, వేణుగోపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాహుల్, అజయ్, కృష్ణ, మల్లారెడ్డి, అంజయ్య, నగేష్, శ్రీనివాస్, ఇంద్రసేనాగౌడ్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అవినీతి పాలనను తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి మల్లారెడ్డి ఓ జోకర్ అని మండిపడ్డారు. ప్రజా సంక్షేమన్ని మరిచి భూ కబ్జాలకు పాల్పడుతున్న మల్లారెడ్డిని ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా టి. సత్యప్రసాద్

నవతెలంగాణ-కాప్రా



ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహాసభలలో మేడ్చల్ జిల్లాకు చెందిన టి.సత్యప్రసాద్ ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ.. 2004లో విద్యార్థి దశలోనే అఖిల భారత విద్యార్థి సమాఖ్య కాప్రా మండల సమితి అధ్యక్షుడిగా పని చేసినట్టు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేసినట్లుగా పేర్కొన్నారు. 2008లో ఉమ్మడి హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2012లో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జైలు జీవితం గడిపినట్లు చెప్పారు. 2020లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మల్లాపూర్ డివిజన్ నుంచి సీపీఐ పార్టీ నుంచి పోటీ చేశానన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-శామీర్‌పేట

అభివృద్ధి చూసే బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ విభాగం నుంచి దుర్గం రాంబాబు తన మిత్రులతో కలిసి గురువారం మంత్రి మల్లా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో దుర్గంరాంబాబు, బి. సతీశ్, గణేశ్, సోహైల్, శేఖర్, కరుణాకర్, రమేశ్, ప్రసాద్, ప్రవీణ్, శివ ఉన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకులు దత్తుగౌడ్, అమిరిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రవీందర్ రావు, సాయిగౌడ్, సంతోష్, ఓంకార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఏఈఆర్‌వో సత్యనారాయణ



నవతెలంగాణ-శామీర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శామీర్‌పేట మండలంలోని యాడారం, మురహరిపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను గురువారం శామీర్‌పేట మండల అసిస్టెంట్ ఎలాక్ట్రోరల్ రిటర్నింగ్ ఆఫీసర్, తహశీల్దార్ సత్యనారాయణ, జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో రాజగోపాల్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్ల కోసం పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన మంచినీరు, శౌచాలయాలు, టెంట్, విద్యుత్తు సౌకర్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వృద్ధుల కోసం ర్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుమలత, ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



నవతెలంగాణ-శామీర్‌పేట

మండలంలోని మురహరిపల్లి గ్రామం పరిధిలోని నర్సన్న గుట్టలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వచ్చి స్వామి వారి కల్యాణం వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ అంతిరెడ్డి, సర్పంచ్ దార భాస్కర్, ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ శామీర్‌పేట్ మండల యూత్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, కత్తి బాలయ్య, బాల్‌రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

"ఓటర్ చైతన్యానికి" కృషి చేద్దాం

ఓటరు అను నేను..

నవతెలంగాణ-శామీర్‌పేట

ఓటర్ అను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయతను చూపుతాననీ, దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడటానికి, ఒక ఓటరుగా నా కర్తవ్యం అయిన ఓటును శ్రద్ధతో..అంతఃకరణ శుద్ధితో..భయంగాని.. పక్షపాతంగాని.. రాగద్వేషాలు గాని లేకుండా.. నోటుకు, మద్యపానానికి, కులానికి, ప్రాంతీయతకు, పార్టీ దురభిమానాలకు, మతానికి, ఉచిత పథకాల ఎరకు, మరే ఇతర ప్రలోభాలకు లొంగకుండా.. వివేచన, విచక్షణా జ్ఞానంతో నాదేశ రక్షణ.. పురోభివృద్ధికి.. ప్రజల క్షేమానికి.. సామాజిక సమన్యాయం కోసం రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుంటానని, మన భారత రాజ్యాంగం మీద త్రికరణ శుద్ధిగా ప్రమాణం చేస్తున్నాను.

తుర్కపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. జహంగీర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వేద పండితుడి మంత్రోచ్చారణల మధ్య, పాస్టర్, మౌల్సాబ్ ప్రార్ధనలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మహేష్ , యూత్ ప్రెసిడెంట్ శివకుమార్, ఉప సర్పంచ్ యూసుఫ్ బాబా, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-బోడుప్పల్

గుర్తు తెలియని మృతదేహం లభించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. మేడిపల్లి సీఐ పి.సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని కట్టమైసమ్మ వైన్స్ సమీపంలో ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు 100కు సమాచారం ఇవ్వడంతో మేడిపల్లి పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి చూడగా 55 ఏండ్ల కలిగిన ఒక వ్యక్తి మృతి చెందాడు. ఆ వ్యక్తి గడ్డం మీసాలు కలిగి ఉండడంతో పాటు నీలిరంగు తెలుపు రంగు చెక్స్‌గల టీ షర్టు, నీలిరంగు లాగు ధరించి ఉన్నాడని తెలిపారు. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలిస్తే మేడిపల్లి పోలీస్ ఫోన్ నెంబర్లను 8712662702,8712662172 సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

ఆ నలుగురితో మంత్రి మల్లారెడ్డికి గుబులు

- యాదవ, గౌడ సామాజికవర్గం నేతలు కావడమే కారణం
- కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేరికతో పెరిగిన బలం









నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి సునాయాసంగా గెలిచి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని బయట గంభీరంగా ప్రదర్శిస్తున్నా లోలోపల గుబులుగా ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆయన నియోజకవర్గం మొత్తం సుడిగాలి పర్యటన చేస్తూ పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు పెడుతూ మల్లారెడ్డిని రాజకీయంగా, వ్యక్తిగతంగా తీవ్రంగా విమర్శిస్తున్నారు. అదే సమయంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శిష్యుడిగా కొనసాగుతున్న నక్క ప్రభాకర్‌గౌడ్ గురువు బాటలో నడిచి కాంగ్రెస్ పార్టీలో చేరి ఇటీవల శామీర్‌పేట కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా తిరుగుతూ కాంగ్రెస్‌లోకి పెద్ద ఎత్తున వలసలను ప్రోత్సహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సైతం మంత్రి మల్లారెడ్డిపై నేరుగా విమర్శల బాణాలను ఎక్కుపెట్టారు. మంత్రి మల్లారెడ్డి పువ్వుల మ్మి.. పాలు అమ్మి కోట్ల రూపాయలు సంపాదించలేదని దివంగత మాజీ సీఎం జయలలిత డబ్బులు కొట్టేసారని గుడ్లపోచంపల్లి మున్సిపాల్టీలో నిర్వహించిన ఎన్నికల సభలో విమర్శలు గుప్పించారు.



మేడ్చల్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మల్లారెడ్డి తర్వాత ఆ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించే దీటైనా నాయకుడే లేడనే మాటలు వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఇటీవల మేడ్చల్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరు కానప్పటికీ అతడి ప్రధాన అనుచరులుగా కొనసాగుతున్న గోమారం బాల్‌రె డ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డిలు హాజర య్యారు. బీసీ సామాజిక వర్గ నేతలైన వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్‌గౌడ్, బలమైనరెడ్డి సామాజిక వర్గ నేతలు సుధీర్ రెడ్డి, హరివర్ధన్‌రెడ్డిలు నలుగురి కలయికతో మంత్రి మల్లారెడ్డి గుబులుగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరి కలయికను గమనించిన మంత్రి మల్లారెడ్డి అప్రమత్తమై ఎన్నడూ లేని విధంగా ఇటీవల మేడ్చల్‌లో బూత్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి దిశ నిర్దేశం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ, గౌడ కులానికి చెందిన ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వీరిపై కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్‌యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్ ప్రభావం ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మంత్రి మల్లారెడ్డికి ప్రస్తుత ఎన్నికలు 2018లో గెలిచినంత సునాయాసంగా గెలిచే అవకాశాలు లేనట్లుగా కనిపిస్తున్నాయి.

నేను లోకల్.. మైసమ్మగూడలో పుట్టి పెరిగా : మంత్రి మల్లారెడ్డి

- నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రాన్ని దివాలా తీయిస్తారు



నవతెలంగాణ-మేడ్చల్

నేను లోకల్..గుడ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో పుట్టి పెరిగానని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుడ్లపోచంపల్లి మున్సిపాలిటీని మరో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌గా తీర్చిదిద్దిన ఘనత తనకే దక్కుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం గుడ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన రోడ్డు షోలో మల్లారెడ్డి పాల్గొని కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తనకన్నా మంచి అభ్యర్థి దొరికితే ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే రాష్ట్రాన్ని దివాలా తీపిస్తారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ హయంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం కరువు కాటకాలతో విలవిలలాడిదని తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నందారెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మెన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షులు దయనంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మున్సిపల్ అధ్యక్షులు సంజీవ గౌడ్, శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,విజయనందా రెడ్డి, రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, మర్రి నర్సింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మేడ్చల్ మున్సిపాలిటీలో చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కోడలు శాలిని పాల్గొని ఓటర్లకు కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్ పాల్గొన్నారు.

'అధికారుల అలసత్వం వల్లనే అక్రమ భూ కబ్జాలు'



నవతెలంగాణ-దుండిగల్

అధికారుల అలసత్వంతోనే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 191 అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఉన్న ప్రభుత్వ భూమి కబ్జా అవుతుందని సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాచుపల్లి మండల పరిధిలోని ఎక్కడ చూసినా కబ్జాల మాయం అవుతుందన్నారు. ఎకరం భూమి కబ్జా చేసి నెల గడుస్తు న్నా ఇప్పటికీ వరకు రెవెన్యూ అధికారులు, మున్సిప ల్ అధికారులు, తహశీల్దారు ఎవ్వరూ అటువైపు వెళ్లిన దాఖలాలు లేవు అంటే అధికారుల కన్ను సైగలతో తతంగం నడుస్తుందని ఆరోపించారు. ఎన్నికల తరువాత అందరూ బాగోతం బయట పడుతుందన్నారు. అందరి బాగోతం విజిలెన్స్ అధికారుల చేతిలో వుంది కనుక ఎన్నికల తరువాత ఏ ప్రభుత్వం వచ్చినా కబ్జాదారులు బాగోతం బయట పడుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి. కారులు చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. కార్యక్రమంలో యాదయ్య , భాస్కర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR
E.A.NO. 408 OF 2017
IN
E.P.NO. 25 OF 2010

Between:
G. Krishna
..Petitioner/Decree Holder/ Plaintiff No.1
AND
Varikuti Madangopal Swamy .
Respondents/J.D. Rs/Defendants

To,
1.Varikuti Madangopal Swamy S/o. Late V.V. L. Narasimha Rao, Age: Major,
2.Varijkuti Srinivasa Venkatasai S/o. late V.V. Narsimha Rao, Age: Major,
3.Mr. V. Swarajya Lakshmi W/o. Late V. Sudarshanam,Age: Major,
4.Varikuti Sathya Murthy, S/o. Sudarshanam Age: Major, Mr. V. Narayan Rao S/o. Late Rama Rao Age: 64 years, (All are R/o. E-II, IDA, Patancheru, Medak District New District Sanga Reddy)
6. Mr. K. Chennakesava Rao S/o. Late K.P. Naidu Aged about: 45 years, Flat No. 601, Sai Kesava Towers, Near NAC Second Gate, Kondapoor, R.R.District.
7.K. Saratchandra S/o. Nagabhu shanam Age: 37 Years,R/o. Flat no. 106, Sai Surabhai Awaas Apartments,Madhuranagar, Vengal Rao Nagar, Hyderabad.
..Respondents/J.D. Rs/Defendants

NOTICE

Please take notice summons that the petitioner/Decree Holder/Plaintiff No.1 filed the above E.P. against the Respondent/J.D. Rs/Defendants for execution of the E.P. the Respondents/J.D. Rs/Defendants are hereby informed that above E.P.No. 25 of 2010 and E.A.No. 408 of 2017 posted on 24-11-2023 at 10.30 a.m. for your appearance counter and written statement i any before the PRL, SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT. L.B. NAGAR, inspite of this clear notice, if you failcd to appear before this Hon'ble Court the matter will be decided in your absence. Hence this notice.

// By order of Court//
(SANTHOSH MANNE)
Advocate
O/o. H.No. 2-4-125/M/27,Sri Sri Nagar, Mallikarjuna Nagar Uppal, Medchal Malkajgiri District
Cell: 9959991048 & 6281584536.

DOCUMENT LOST

MOHAMMED MUKRAM ALI, S/o. MD. RIYASATH ALI FAROOQUI, aged about 49 Years, Occ: Private Employee, Resident of House No. 16-6-514, Kattelguda, Hyderabad-500024, Telangana Sate Link document bearing No.1199/1991, lost by me while traveling in Car from my Kattelguda to L.B. Nagar, SBH Colony Xerox Centre, on 25-10-2023.if anybody found please contact above address,
Mukram ali : 9705787462

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.NO. 5008 OF 2022

Between:
ICICI BANK Rep.by its Authoilzed Officer, Hyderabad.
... Plaintiff
And
SHRUSHTI EDUCATIONAL SOCIETY ... Defendant

To
1. SHRUSHTI EDUCATIONAL SOCIETY REP BY PRESIDE LAKSHMI VENNALA GORRY, R/o FLAT No.BH-6/7, IAS/IPS COLONY, ROAD No.10, BANJARAHILLS, HYDERABAD. 500034
2. LAKSHMI VENNALA GORRY, R/o FLAT No.BH-16/7, IAS/IPS COLONY, ROAD No.10, BANJARAHILLS, HYDERABAD. 500034
...Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 17.11.2023. You are hereby 1 directed to appear before the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 17.11.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1, No 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad — 500 016.

IN THE COURT OF THE HON'BLE Prl.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: IBRAHIMPATNAM
O.S.NO.306 OF 2021

BETWEEN:
POREDDY JAYAPRADHA
.. PLAINTIFFS
A N D
BAKARAM BHASKAR REDDY
And others .. DEFENDANTS

To
D-4 BAKARAM SAROJAMMA, W/o Late Chinna Yadagiri Reddy, Aged about 75 years, Occ: Agriculture, R/o Plot No.219, Srinivasapuram Colony, Road No.10, Hasthina puram, Ranga Reddy District.

NOTICE

The Plaintiffs had filed the above suit for Partition and Separate Possession against the Defendants including you in respect of land admeasuring Ac.1.05 Gts in Sy.No.155/A, Ac.1.11 Gts in Sy.No.157/A/1, Ac.0.19 Gts in Sy.No.159/AA, Ac.0.05 Gts in Sy.No.172/A, Ac.0.12 Gts in Sy.No.173/A/1, Ac.0.03 Gts in Sy.No.177/AA/7, Ac.0.03 Gts in Sy.No.178/AA, Ac.0.17 Gts in Sy.No.179/AA/2, together admeasuring Ac.3.35 Gts, situated at Khagazghat Village, Manchal Mandal, Ranga Reddy District. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 15.11.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
B.SHIVA KUMAR, B.BHUSHAN & B.SUBHASH CHANDRA BOSE REDDY, Advocates,
Flat No.203, S.V's Sreeja Residency, Sri Laxmi Ganesh Nagar Colony, Bairamlguda, Karmanghat,Hyderabad – 500079

IN THE COURT OF THE HON'BLE EXCISE MAGISTRATE CUM III ADDL. JUNIOR CIVIL JUDGE : SANGAREDDY
I.A.NO. 253 OF 2022
IN
O.S. NO. 438 OF 2022

Between:
1. Tatikonda Maha Laxmi and another
... Petitioner/ Plaintiffs
AND
1. Kuthuru Prabhu and others
....Respondents/Defendants

NOTICE

To,
1. Y.Vamshi Krishna S/o. late Satyanarayana, Age: 41 yrs, Occ: Business,
2. Smt.B.Praveena W/o. Veera Raghavulu, Age: 39 yrs, Occ: Hou sehold, Defendant No.3 and 4 are R/o. Plot No.98 and 99, Flat No. G-4, Mahalakshmi Nilayam, Balaji Nagar, Nizampet, Hyderabad
Sir,

Please take notice that the plaintiffs filed the above petition against you both and other defendants in respect of agriculture land bearing bearing Sy.No. 479/E Admg. Ac.0-22 ½ situated at Nandigama village, Patancheru Mandal, Sangareddy District. In which the Hon'ble court was pleased to order issue notice to you and the above I.A is posted on 20-12-2023 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above petition will be decided in your absence.

(By order of the court)
Sd/-
M. Narsimlu
Advocate
H.No. 11-201, Shanthi Nagar Patancheru Town and Mandal, Sangareddy District. 9440477482
Date: 3-11-2023
Place:Sangareddy.

గౌరవనీయమైన ఎక్సైజ్ మేజిస్ట్రేట్ కమ్ III ADDL కోర్టులో. జూనియర్ సివిల్ జడ్జి : సంగారెడ్డి
I.A. నం. 253 ఆఫ్ 2022
IN
O.S. నం. 438 ఆఫ్ 2022

మధ్య:
1. తాటికొండ మహా లక్ష్మి మరియు మరొకరు ...పిటీషనర్/వాది
మరియు
1. కూతురు ప్రభు మరియు ఇతరులు ...ప్రతివాదులు/ప్రతివాదులు

నోటీసు

కు,
1. వై.వంశీ కృష్ణ S/o. దివంగత సత్యనారాయణ, వయస్సు: 41 సంవత్సరాలు, Occ: వ్యాపారం,
2. శ్రీమతి.బి.ప్రవీణ W/o. వీర రాఘవులు, వయస్సు: 39 సంవత్సరాలు, Occ: గృహస్థం, ప్రతివాది NO. 3 మరియు 4 R/o. ప్లాట్ నెం.98 మరియు 99, ఫ్లాట్ నెం.జి-4, మహాలక్ష్మి నిలయం, బాలాజీ నగర్, నిజాంపేట్, హైదరాబాద్.
సర్,

దయచేసి సై.నెం. 479/E Admg. Ac.0-22 ½ సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు మండలం, నందిగామ గ్రామంలో ఉంది. దీనిలో గౌరవనీయ న్యాయస్థానం మీకు నోటీసు జారీ చేయాలని ఆదేశించడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది మరియు పై I.A మీ హాజరు కోసం 20-12-2023 ఉదయం 10-30 గంటలకు పోస్ట్ చేయబడింది, కాబట్టి మీరు దయచేసి గౌరవనీయమైన కోర్టుకు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా తప్పకుండా హాజరుకావాలి, లేకుంటే పై పిటిషన్ మీరు లేనప్పుడు నిర్ణయించబడుతుంది.

(కోర్టు ఆదేశం మేరకు)
Sd/-
ఎం. నర్సింలు
న్యాయవాది
H.No. 11-201, శాంతి నగర్, పటాన్‌చెరు పట్టణం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా. 9440477482
తేదీ: -11-2023
స్థలం: సంగారెడ్డి

గౌరవనీయమైన ఎక్సైజ్ మేజిస్ట్రేట్ కమ్ III ADDL కోర్టులో. జూనియర్ సివిల్ జడ్జి : సంగారెడ్డి
O.S.NO. 438 ఆఫ్ 2021

మధ్య:
1. తాటికొండ మహా లక్ష్మి మరియు మరొకరు ...వాది
మరియుజి
1. కూతురు ప్రభు మరియు ఇతరులు ....ప్రతివాదులు

నోటీసుజి

కు,
1. వై. వంశీ కృష్ణ S/o. దివంగత సత్యనారాయణ, వయస్సు: 41 సంవత్సరాలు, Occ: వ్యాపారం,
2. శ్రీమతి.బి.ప్రవీణ W/o. వీర రాఘవులు, వయస్సు: 39 సంవత్సరాలు, Occ: గృహస్థం, ప్రతివాది No. 3 మరియు 4 R/o. ప్లాట్ నెం.98 మరియు 99, ఫ్లాట్ నెం.జి-4, మహాలక్ష్మి నిలయం, బాలాజీ నగర్, నిజాంపేట్, హైదరాబాద్.
సర్,

సై.నం.ని కలిగి ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించి మీ ఇద్దరికి మరియు ఇతర ప్రతివాదులకు వ్యతిరేకంగా విభజన మరియు విడిగా స్వాధీనం కోసం వాది పైన దావా వేసినట్లు దయచేసి గమనించండి. 479/E Admg. Ac.0-22 ½ సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, నందిగామ గ్రామంలో ఉంది. మీకు సమన్లు జారీ చేయాలని ఆదేశించడం పట్ల గౌరవనీయమైన న్యాయస్థానం సంతోషిస్తోంది మరియు పై దావా 20-12-2023న ఉదయం 10-30 గంటలకు మీ హాజరు కోసం పోస్ట్ చేయబడింది, కాబట్టి మీరు దయచేసి గౌరవనీయమైన కోర్టుకు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా తప్పకుండా హాజరుకావాలి, లేకుంటే పైన పేర్కొన్న దావా మీరు లేనప్పుడు నిర్ణయించబడుతుంది.

(కోర్టు ఆదేశం మేరకు)
Sd/- ఎం. నర్సింలు
న్యాయవాది
H.No. 11-201, శాంతి నగర్, పటాన్‌చెరు పట్టణం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా. 9440477482
తేదీ: -11-2023. (స్థలం: సంగారెడ్డి)

IN THE HON'BLE HIGH COURT OF JUDICATURE AT MADRAS
W.P No. 27979 of 2004

Dr. M.K. Mani, Chief Consultant – Nephrologist, Apollo Hospitals Enterprise Ltd., 21, Greams Lane, Off Greams Road, Chennai 600 006. ...Petitioner
Vs
1. The State of Tamil Nadu, Rep.by its secretary, Department of Food and Civil Supplies & Consumer Affair, Fort St. George, Chennai 600 009.
2. Sh. Khadir Mohideen, Police Quartres, Mulapet, Andhra Pradesh
3. State Consumer Disputes Redressal Commission, Eruvaka Buildings Kaltarbad, Hyderabad, Andhrapradesh ...Respondents

To
Sh. Khadir Mohideen,
Police Quartres, Mulapet,
Andhra Pradesh
Sir,

Sub: W.P No. 27979 of 2004 - Dr. M.K.Mani Vs Sh. Khadir Mohideen & others - High Court, Madras.

Kindly take notice that the above Writ Petition filed by client M/s Apollo Hospitals Enterprise Ltd., for a Writ of Prohibition, prohibiting, State Consumer Disputes Redressal Commission, Andhra Pradesh from proceeding with F.A (S.R) 6176 of 2003 came up before the Hon'ble High Court, Madras on 10.10.2023 and the Hon'ble High Court permitted us to effect service through paper publication returnable by 7.11.2023. Hence kindly be present before the Hon'ble High Court on 7.11.2023 at 10.30 a.m either in person or through pleader failing which please note that the matter will be heard in your absence.

Yours truly,
Sd/-
(S.ARUN PRASAD)
COUNSEL FOR PETITIONER

IN THE HON'BLE HIGH COURT OF JUDICATURE AT MADRAS
W.P No. 6506 of 2005

Apollo Hospitals Enterprise Ltd., 21, Greams Lane, Off Greams Road, Chennai 600 006. Rep. by their Legal Officer, Mr. S.M. Mohan Kumar ...Petitioner
Vs
1. The State of Tamil Nadu, Rep.by its secretary, Department of Food and Civil Supplies & Consumer Affair, Fort St. George, Chennai 600 009.
2. Sh. Khadir Mohideen, Police Quartres, Mulapet, Andhra Pradesh
3. State Consumer Disputes Redressal Commission, Eruvaka Buildings Kaltarbad, Hyderabad, Andhrapradesh ...Respondents

To
Sh. Khadir Mohideen,
Police Quartres, Mulapet,
Andhra Pradesh
Sir,

Sub: W.P No. 6506 of 2005 – M/s Apollo Hospitals Enterprise Ltd., Vs Sh. Khadir Mohideen &others – High Court, Madras.

Kindly take notice that the above Writ Petition filed by client M/s Apollo Hospitals Enterprise Ltd., for a Writ of Prohibition, prohibiting, State Consumer Disputes Redressal Commission, Andhra Pradesh from proceeding with F.A (S.R) 6176 of 2003 came up before the Hon'ble High Court, Madras on 10.10.2023 and the Hon'ble High Court permitted us to effect service through paper publication returnable by 7.11.2023. Hence kindly be present before the Hon'ble High Court on 7.11.2023 at 10.30 a.m either in person or through pleader failing which please note that the matter will be heard in your absence.

Yours truly,
Sd/-
(S.ARUN PRASAD)
COUNSEL FOR PETITIONER

IN THE COURT OF THE HON'BLE EXCISE MAGISTRATE CUM III ADDL. JUNIOR CIVIL JUDGE : SANGAREDDY
O.S.NO. 438 OF 2021

Between:
1.Tatikonda Maha Laxmi and another
... Plaintiff
AND
1.Kuthuru Prabhu and others
.... Defendants

NOTICE

To,
1. Y.Vamshi Krishna S/o. late Satyanarayana, Age: 41 yrs, Occ: Business,
2. Smt.B.Praveena W/o. Veera Raghavulu, Age: 39 yrs, Occ: Hou sehold, Defendant No.3 and 4 are R/o. Plot No.98 and 99, Flat No.G-4, Mahalakshmi Nilayam, Balaji Nagar, Nizampet, Hyderabad..
Sir,

Please take notice that the plaintiff filed the above Suit for partition and separate possession against you both and other defendants in respect of agriculture land bearing Sy.No. 479/E Admg. Ac.0-22 ½ situated at Nandigama village, Patancheru Mandal, Sangareddy District. In which the Hon'ble court was pleased to order issue summons to you and the the above suit is posted on 20-12-2023 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above suit will be decided in your absence.

(By order of the court)
Sd/-
M. Narsimlu
Advocate
H.No. 11-201, Shanthi Nagar Patancheru Town and Mandal, Sangareddy District. 9440477482
Date: 3-11-2023
Place:Sangareddy.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.547 OF 2021

BETWEEN:
Smt.Boddu Kistamma
....Plaintiffs
AND
Smt.Anuradha and others
...Defendants

To,
NOTICE

Yarlagadda Venkat Rao S/o, Y.Pandu Raga Rao, Aged about: 49 years, Occ: Business. R/o, H.No.1-2-48, Plot No.308, Venkata Kalyan Residence,Nizampet Road, Opposite 7 Hills Hyder Nagar, Kukatpally Medchel malkajgiri Dist.
...Defendant No.12

Take Notice that the plaintiff filed the suit for partition and separate possession Vide O.S.No.547/2021 on the file of Hon'ble II ADDL. Junior Civil Judge at Sangareddy against you and others and the above said suit is posted for your appearance on 08-11-2023, if you are fail to attend before the Hon'ble Court may take decision against you.

//BY ORDER OF THE COURT //
K. ANJANEYULU
B.A.LL.S.
ADVOCATE
H.No: 2-87, Vill: Lakdaram
Mdl: Patancheru, Dist. Sengareddy
Cell: 8096278907.7981770411

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S. 104 OF 2020

Between:
Smt Ankenagari Kavithe
...Plaintiff
AND
Ankengari Sravan Kumar.
Raju goud & others
...Defendants

To
1. P. Devender Rao S/o P. Rajeshwar Rao. aged about 60 years, Occ: Business, R/o Flat No. 322, Kamalapuri Colony, Hyderabad
2. P.Jaya Chandra Reddy S/o P. Raji Reddy, aged about 64 years, Occ: Agrl., R/o Plot No. 18, Road No. 11, Dhanalaxmi Colony, Mahendra Hills, Secunderabad.

Please take notice that the above plaintiffs file a slit for partition and separatte possession against the Defendants No. 1 to 5 before the above mentained court and the same is stand posted 28-11-2023 at 10:30 A.M for appearance of you. if you fail to appear on the said date, the matter will bedecided ex-partee.

// BY ORDER OF THE COURT//
A.M. JANARDHAN GOUD
Advocate
Sangareddy

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S. 105 OF 2020

Between:
Ankenagari Santosh Goud
...Plaintiff
AND
Ankengari Meena & others
...Defendants

To
1. P. Devender Rao S/o P. Rajeshwar Rao. aged about 60 years, Occ: Business, R/o Flat No. 322, Kamalapuri Colony, Hyderabad
2. P.Jaya Chandra Reddy S/o P. Raji Reddy, aged about 64 years, Occ: Agrl., R/o Plot No. 18, Road No. 11, Dhanalaxmi Colony, Mahendra Hills, Secunderabad.

Please take notice that the above plaintiffs file a slit for partition and separatte possession against the Defendants No. 1 to 4 before the above mentained court and the same is stand posted 28-11-2023 at 10:30 A.M for appearance of you. if you fail to appear on the said date, the matter will bedecided ex-partee.

// BY ORDER OF THE COURT//
A.M. JANARDHAN GOUD
Advocate
Sangareddy

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

'వినియోగదారుల దినోత్సవంలో
విద్యుత్ సమస్యల పరిష్కారం'

నవతెలంగాణ - ధూల్‌పేట్

వినియోగదారుల దినోత్సవంలో విద్యుత్ సమస్యల పరిష్కారం, పలు సూచనలను అధికారులు ఇస్తారని మీరాలం సబ్ డివిజన్ ఏఈ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) సూచనల మేరకు ఖాజా పహాడీ సబ్ స్టేషన్ టీఎస్ఎస్పీడీసీఎల్ సమీపంలోని మీరాలం సబ్ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 3న వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతుందన్నారు. మీరాలం, చందూలాల్ బారాదరి, అత్తాపూర్, కిషన్ బాగ్ సెక్షన్ల వినియోగదారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఈ దినోత్సవానికి హాజరై బిల్లులు, ఇతర విద్యుత్ సమస్యలపై నమోదు చేసుకోవచ్చన్నారు. డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏడీఈ కె. వెంకటేష్ గౌడ్, అధికారులు పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇస్తారని వివరించారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం



- **ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

నవతెలంగాణ- నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధే తన లక్ష్యం అని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్‌లోని సాయి నగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్, కాలనీవాసులు గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరంతరం అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో 118 జీఓ తీసు కొచ్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఇంటికీ రిజిస్ట్రేషన్ చేయించే బాధ్యత నాదే అని భరోసా ఇచ్చారు. ఎన్నో వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని వివరించారు. తనను మరోసారి ఆశీర్వదించి..కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయ్యండి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కర్మన్ ఘాట్ కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్‌లో చంపాపేట్, లింగోజిగూడ, హస్తినపురం డివిజన్లకు సంబంధించిన బూత్ ఇంచార్జిలు, బూత్ కో ఆర్డినేటర్లు, బూత్ కమిటీ సభ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటి గడపకూ బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లి, పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, పద్మ శ్రీనివాస్ నాయక్, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జిలు జక్క.వెంకట్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, డివిజన్ల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, సత్యంచారి, రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, ఆదిలక్ష్మి, రోజారెడ్డి పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డికి బాలాజీ వెల్ఫేర్ కాలనీ అసోసియేషన్ మద్దతు

నవతెలంగాణ - హస్తినాపురం

వచ్చే శాసనసభ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి శ్రీ బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు పూర్తి స్థాయిలో ఉంటుందని కాలనీ ప్రతినిధులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి నేతృత్వంలో శ్రీ బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంకా మిగిలిపోయిన వాటిని కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చేలా ఉందన్నారు. కారు గుర్తుకు ఓటేసి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి రాంపల్లి నర్సింహ బృందంతో పాటు ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తర్వాత వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త నారగోని శ్రీనివాస్ యాదవ్, శివారెడ్డి, పల్లం శ్రీనివాస్, ఆది లక్ష్మి, కాలనీ అధ్యక్షుడు రాజిరెడ్డి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్‌లోని నువ్వుల బండలో బంగారు మైసమ్మ గుడి నిర్మాణ పనుల శంకుస్థాపన, భూమి పూజకు గురువారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త గుడి నిర్మాణానికి 30వేల రూపాయల సిమెంట్ బస్తాలను అందజేశారు. ఈ పూజలో అనంతుల రాజా రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు అనంతుల యాదగిరి రెడ్డి, గుత్తా భాస్కర్ రెడ్డి, శ్యామల యాదగిరి, దేవాలయ కమిటీ అధ్యక్షులు రాస్తపురం లక్ష్మణ్, ద్రాక్షారావ్ ప్రదీప్ కుమార్ గౌడ్, నారి కిషన్, దంతూరి శ్రీకాంత్, దంతూరి శ్రీధర్, కందికంటి జగదేష్, యాదిలాల్, గంగాదేవి సురేష్, యెగ్గ మహేందర్, గంగాదేవి సాయి పాల్గొన్నారు.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ అధ్యక్షులుగా వెంకట సుబ్బయ్య, సెక్రటరీగా సీతారాంబాబు





నవతెలంగాణ - బడంగ్ పేట్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) ఐఈఐ, హైదరాబాద్ చాప్టర్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ లో ఉన్న ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల యంవీయస్సార్ కళాశాలలో మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట సుబ్బయ్య అధ్యక్షులుగా, మేనేజ్‌మెంట్ బోర్డు మెంబర్ డాక్టర్ సీతారాంబాబు సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డా.కె.సీతారాంబాబు ఎఫ్ఐఈ, టిఎస్‌సి సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లో స్కాఫ్ ప్రాజెక్ట్‌ల విశ్లేషణ, డిజైన్, డెవలప్‌మెంట్, ఇంప్లిమెంటేషన్, పోస్ట్ ఇంప్లిమెంటేషన్‌లో 25 సంవత్సరాల వృత్తిపరమైన అనుభవం కలిగి ఉందన్నారు. యుఎస్ఏ, సింగపూర్‌లో 5 సంవత్సరాలు పనిచేశారని తెలిపారు. అతను హైదరాబాద్‌లోని క్యాప్ జెమినీలో స్కాఫ్ ప్రాక్టీస్ హెడ్, హైదరాబాద్‌లోని సీతా కార్ప్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌లో స్కాఫ్ ప్రాక్టీస్ డైరెక్టర్‌గా ఉన్నారన్నారు. ఇంకా మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ బోర్డు సభ్యులుగా అనేక ఇంజినీరింగ్ కళాశాలల్లో అతిథి ఉపన్యాసాలు అందించాడని వివరించారు. జేఎన్‌టియుహెచ్ నుండి ఎంబిఏ, ఎంటెక్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ డిగ్రీని పొందారని చెప్పారు. వివిధ హోదాలలో అనేక వృత్తిపరమైన సంస్థలలో పాల్గొంటారని పేర్కొన్నారు. అతను ప్రస్తుతం ఐఈటీఈ (ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్) లో పాలక మండలి సభ్యుడు అని వెల్లడించారు. ప్రొఫెసర్ వెంకట సుబ్బయ్య యంవీయస్సార్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. ఇదే ఎన్నికల్లో ఎక్జామ్ బ్రాంచ్ డీన్ ప్రొ. గజానన ఐఈఐ బోర్డు సభ్యుడిగా ఎన్నికయ్యారని తెలిపారు.

డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ సీతారాంబాబు మాట్లాడుతూ అన్ని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ మౌలిక సదుపాయాల యొక్క సమర్థ వినియోగం చేస్తూ..సహకారాల ద్వారా విద్యార్థి అధ్యాయాలకు కార్యకలాపాలను సులభతరం చేస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యార్థి అధ్యాయాలు సంస్థ సభ్యులుగా ఐఈ ఉనికిని పెంచుతామని చెప్పారు. అనంతరం మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె పి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ యంవీయస్సార్ నుండే ఐఈఐలో కీలక బాధ్యతలలో ఎన్నికవ్వడం కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.గజాననలను సెక్రటరీ యం కృష్ణకుమార్, ట్రెజరర్ సుధాకర్, వైస్ చైర్మన్‌లు పీ.విశ్వప్, జితేంద్రనాథ్, జాయింట్ సెక్రటరీ వాసుదేవరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.కనకదుర్గా, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యస్జీయస్ మూర్తీ, డీన్‌లు, హెచ్ఓడీలు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు అభినందించారు.

మార్నింగ్ వాకర్స్‌తో మధుయాష్కీ

నవతెలంగాణ - హయత్‌నగర్



ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మన్సూరాబాద్‌పెద్ద చెరువు వద్ద మార్నింగ్ వాకర్స్‌తో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ రౌడీ, గుండాలకు నెలవుగా మారిన ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ బుద్ధ సత్యనారాయణ, సుజాత రెడ్డి, స్వర్ణ మాధవి కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం - చార్మినార్
శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

'డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

దుర్గా భవాని నగర్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని అధ్యక్షులు లాట్టుపల్లి రమేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కాలనీలో భూగర్భ డ్రైనేజీ నూతన పైపులైన్ పనులను వైస్ ప్రెసిడెంట్ ఆకుతోట వెంకట్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ముకేశ్, వాటర్ వర్క్స్ శ్రీనివాస్, ఎల్ఎస్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్'



నవతెలంగాణ - చైతన్యపురి

భౌతిక దాడులు, నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. ఆర్కే పురం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అరవింద శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని, మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై చేసిన ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో నీకు టికెట్ రావడం, రాకపోవడం మీ పార్టీ పంచాయితీ.. ఆ పంచాయితీని అందరికీ పూసి సానుభూతి పొందాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ టికెట్ కోసం రేవంత్ రెడ్డికి తమరు డబ్బులు ఇచ్చారని.. మీ సొంత పార్టీ నాయకులు ఆరోపణలు చేయడం అందరికి తెలిసిందేనని అన్నారు. ఈ ఆరోపణలపై మీ పార్టీ ముఖ్య నాయకుడిని సస్పెండ్ చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని..దానికి తమరే సాక్ష్యం అని అన్నారు. మంత్రి సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సీనియర్ నాయకులు జిల్లెల కృష్ణారెడ్డి, పారేపల్లి దయాకర్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, వాజిద్ పటేల్ పాల్గొన్నారు.

సబితమ్మపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ - బడంగ్‌పేట్



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అసత్య ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అన్నారు. గురువారం బడంగ్‌పేట్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పెద్దబావి ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఇంటిపై ఐటీ దాడులు చేస్తే..మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేపించినట్లు మాట్లాడటం భావ్యం కాదన్నారు. గతంలో బీఆర్ ఎస్ నేతలు మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిపై ఐటీ దాడులను కూడా సబితా ఇంద్రారెడ్డి చేపించారా..? అని నిలదీశారు. ఆదాయ పన్ను శాఖ..కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుందన్న ఇంకిత జ్ఞానం పారిజాత నర్సింహారెడ్డికి లేనట్లు ఉందన్నారు. సబితా రెడ్డి తనకు టికెట్ రాకుండా అడ్డుకుందని, నాపై ఐటీ దాడులు చేయించిందనే చౌకబార్ ఆరోపణలు మేయర్ చేయడం సిగ్గుచేటన్నారు. మంత్రి భూ ఆక్రమణలకు పాల్పడి, రూ.వేల కోట్లు సంపాదించిందని అనడం మంచిదికాదని హెచ్చరించారు. మేయర్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మంత్రిపై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పుట్టగల సంతోష్, బాలేష్ చారి పాల్గొన్నారు.

మధుయాష్కీతో కోదండరాం భేటీ

నవతెలంగాణ - వనస్థలిపురం



ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌తో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో టీజేఎస్ మధుయాష్కీ గౌడ్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టీజేఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మధుయాష్కీ గెలుపు కోసం స్వచ్ఛందంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం పలు రకాల రాజకీయ అంశాలపై చర్చించారు.

లాల్ బహదూర్ నగర్ బీజేపీ అభ్యర్థిగా సామ

నవతెలంగాణ-హయత్ నగర్



తెలంగాణ బీజేపీ నుండి ఆ పార్టీ అధిష్టానం 35మందితో మూడో లిస్ట్‌ను గురువారం విడుదల చేసింది. అందులో ఎల్బీనగర్ నుండి అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సామ రంగారెడ్డి పేరును ఖరారు చేశారు. దీంతో మన్సూరాబాద్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

'కురుమల అభ్యున్నతిని పట్టించుకోని వారు పరాజితులే'



నవతెలంగాణ - ధూల్ పేట్

కురుమల అభ్యున్నతిని పట్టించుకోని వారు కేసులు వేసి పరాజితులయ్యారని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం అన్నారు. ముస్లింజంగ్ వంతెన వద్ద గల కురుమ సంఘం భవనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి నారాయణ, ఉపాధ్యక్షుడు రెక్కాల కొండల్ రాజు, కార్యదర్శి ఎక్కాల కన్నా, కోశాధికారి కట్ట మల్లేషం, ట్రస్ట్ బోర్డు సభ్యులు రేవల్లి ప్రకాశితో కలిసి గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కొందరు ఏనాడు సంఘాన్ని పట్టించుకోక పోగా పలు కేసులు వేయగా..న్యాయస్థానం వారి కేసులను కొట్టి వేసిందని తెలిపారు. ఏపీ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శినని..సంఘం మొత్తం నేనే అన్నట్లుగా చీలంపల్లి రమేష్ కుమార్ ఇప్పటి వరకు పదకొండు కేసులను వేయగా, చివరి కేసులో కూడా ఆయన ఓడి పోయారని వెల్లడించారు. కురుమ సంఘం భవనాన్ని ఆయన అమాంతం కూల్చి వేసి కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. పది సంవత్సరాల క్రితం ఏపీ కురుమ సంఘం, తెలంగాణ కురుమ సంఘం వేరు అని తీర్మానం చేసి తాజాగా అప్పట్లో తెలంగాణ కురుమ సంఘానికి ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే క్రమంలో రెండో సారి కూడా ఎన్నికలు నిర్వహించినట్లు వివరించారు. కురుమల అభ్యున్నతి గురించి ఏనాడు పట్టించుకోని చీలంపల్లి రమేష్ కుమార్‌కు సంఘం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారి నారాయణ, రెక్కాల కొండల్రాజులు మాట్లాడుతూ.. కురుమ సంఘాన్ని భ్రష్టు పట్టించిన చీలంపల్లి రమేష్ కుమార్‌కు సంఘంతో ఎలాంటి సంబంధం లేకున్నా కేసులు వేసి పరాజితులయ్యారని విమర్శించారు. ఈ సమావేశంలో బన్నె బుచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.NO. 4139 OF 2021

Between:
ICICI BANK Rep.by its Authorized Officer, Hyderabad. ... Plaintiff
And
FAROOQ AHMED ... Defendant
To
FAROOQ AHMED R/o H.No: 17-2-927, RAIN BAZAR, YAKATPU RA, HYDERABAD. 500023. ....Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 30.11.2023. You are hereby directed to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 30.11.2023 at 10.30 A.M., failing which the ;matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1, No 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad - 500 016.

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO. 4558 OF 2023

Between:-
Smt Kalapatapu Subhadra & others ... Plaintiffs
And
1. The Tahsildar, Saidabad Mandal, Hyderabad.
2. All Concerned ... Defendants

To,
All Concern

Please take that the above named plaintiffs have filed a suit for declaration, to declare the plaintiffs as legal heirs of deceased Sri K V S N Pavan Kumar against the defendants. The suit posted was on 23.11.2023 for your appearance.
You are therefore requested to be present before the above mentioned court on 23.11.2023 at 10.30 a.m. in person or through an advocate. Failing which you will be set exparte suit will be proceeded against you in your absence.

By order of the Court.
(DONTHINENI SRINIVAS RAO)
B. Narsi Reddy, N Prasad,
M. Sriharsha Reddy,
P Prashanth,
Advocates
Office at : Flat No.101, 1st Floor, Sunanda Apartments,Saleem Nagar Colony, Moosarambagh, Hyderabad-500 036.
Cell: 9849154684, 9553530626
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT RAJENDRANAGAR
O.S.No.289 of 2023

Between:
Mancharla Pruthviraj & Others ...Plaintiffs
And
The Sub-Registrar, Shamshabad, Ranga Reddy District & Others. ...Defendants
To ALL CONCERNED ...Defendant No.3

Please take notice that the Plaintiffs herein have filed a Suit for Declaration under Section 26 RAN. Order VII Rule 1 and 2 of Civil Procedure Code, 1908 against the Defendants to declare the Plaintiffs as lawful Legal heirs of Late Smt. Mancharla Geetha Rani along with other reliefs and the same is posted for your appearance. All concerned are hereby directed to appear in person on 20.11.2023 at 10.30 AM before the Hon' ble Principal Junior Civil Judge, Ranga Reddy District, at Rajendranagar, failing which the case will be decided in your absence.

II By the order of the Court II
Smt.P.Viswajanani
Advocate
Flat No,402, Kaizen Imperial Heights, Umanagar, Begurnpet, Hyderabad 500 016

మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 156/2023
ఇన్
OS NO 114/2017

ధార వసుంధర మరియు ఇతరులు ...పిటిషనర్లు/వాదులు
వర్సెస్
1. చావా హనుమంతరావు వగైరాలు... రెస్పోండెంట్స్/ప్రతివాదులు

To,
R4ధారా ప్రమీల భర్త లేట్ శ్రీనివాస శాస్త్రి
R5 ధారా నరేంద్ర తండ్రి లేట్ శ్రీనివాస శాస్త్రి
R6. ధారా కృష్ణ కిషోర్ తండ్రి లేట్ శ్రీనివాస శాస్త్రి
R4toR6 నివాసము ... విల్లా-24, వెసేల్లా విల్లాస్, శ్రీనగర్, కొండపూర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రము
R7 వెంకటేశ్వర ప్రసాద్ తండ్రి లేట్ చంద్రమౌళి, విశ్రాంత ఉద్యోగి,
R10. ధారా వెంకటరామ శాస్త్రి తండ్రి లేట్ చంద్రమౌళి.
R7 & R10 నివాసము .... ప్లాట్ నెం.202, బ్లాక్ F, ఆదిత్య సన్ షైన్ అపార్ట్మెంట్, ఖానాపూర్, హిజయత్ నగర్ కొండపూర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రము.
R11 యనమండ్ర సత్యమూర్తి తండ్రి రామమూర్తి C/o YV రామచంద్ర, second floor, తిరుమల అపార్ట్మెంట్స్, యూసుఫ్ గూడ చెక్ పోస్ట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రము.
R15 యనమండ్ర ఉమ భర్త భాస్కర్ తల్లి శ్రీదేవి, ప్లాట్ నెం. G1, ground floor, తిరుమల అపార్ట్మెంట్స్, యూసఫ్ గూడ చెక్ పోస్ట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రము.
R17 మల్లాది గిరిజ భర్త లక్ష్మణ శాస్త్రి, నం.405, విజయలీల అపార్ట్మెంట్, ధరంకరం రోడ్డు, లీలా నగర్, అమీర్ పేట హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రము.

మిమ్ములను ప్రతివాదులుగా చేర్చు నిమిత్తం పై పిటిషన్ దాఖలు చేసినందున ఇందువిషయమై మీ ఆక్షేపణల నిమిత్తం 30-11-2023 పగలు 10-30 నిమిషములకు ఖుద్దునగాని వకీలుద్వారా కానీ పైకోర్టులో హాజరయి కోర్టువారితో మనవి చేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీపరోక్షమున విచారించి తీర్మానము చేయబడునని తెలియచేయటమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
గుడ్లదొన చంద్రశేఖర్
పాలకవీటి కృష్ణమూర్తి
అడ్వొకేట్స్,ఒంగోలు. ప్రకాశం జిల్లా,
సెల్ నెం 99630 23344

ఆర్వో ఆఫీసుల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి



- జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ
- 13న నామినేషన్ల పరిశీలన..
- 15న ఉపసంహరణ ప్రక్రియ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లాలోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టర్ జిల్లాలోని కార్వాన్, బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట, చార్మినార్, మలక్‌పేట నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించవలసిన ధృవపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించవలసిన నియమ నిబంధనలు, హెల్ప్‌డెస్క్, ఆన్‌లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు తదితరులపై రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారి అవగాహనను పరిశీలించారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతించాలన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ స్వీకరించాలని అభ్యర్థులు సమర్పించే సమయంలో వారికి ఏమైనా సందేహాలు కలిగితే వాటిని నివృత్తి చేయడంతో పాటు ఎలాంటి పొరపాటు లేకుండా నామినేషన్ సమర్పించే విధంగా సిబ్బంది సహకరించాలన్నారు. రిటర్నింగ్ అధికారి గది, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ గదిని, హెల్ప్‌డెస్క్, రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రెండు వైపులా 100 మీటర్ల దూరంలో బారికేడ్లను ఏర్పాటు చేయాలని, అభ్యర్థితో పాటు వచ్చేవారిని అక్కడే నిల్వరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. నేటి నుంచి ఉదయం 11 గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 3గంటలకు వరకు నామినేషన్లను స్వీకరిస్తారని, 13వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ఆర్వో కార్యాలయంలో సీసీ కెమెరాలు, వీడియోగ్రాఫర్, డిజిటల్ గోడ గడియారాలు, ఫోటోగ్రాఫర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణపై సమీక్ష

నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గురువారం జిల్లా ఎన్నికల అధికారి భారతి హోళికేరి, ఐఏఎస్, జిల్లా రిటర్నింగ్ అధికారి 049-లాల్ బహదూర్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భారతి హోళికేరి..ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భద్రత గురించి అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సందర్భంగా రాజకీయ పార్టీల కార్యకర్తలను 100 మీటర్ల సరిహద్దు దూరంలోనే నిలిపివేయాలన్నారు. ఎట్టి పరిస్థితిల్లోనూ గుంపులుగా జనం రాకుండా చూడాలన్నారు. ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇతర సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జానకి రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సాయిశ్రీ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎస్.పంకజ, రిటర్నింగ్ అధికారి, 049-లాల్ బహదూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం, రవీందర్ కుమార్ ఈఆర్ఓ, టీ.దశరథ్, ఏఆర్ఓ, సి.అరుణ కుమారి ఏ ఆర్ఓ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మార్పు కోరుకుంటున్న మలక్‌పేట

- ఒక్కో కార్యకర్త ఒక్కో షేక్ అక్బర్ కావాలి
- మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్‌పేట నియోజకవర్గం మార్పు కోరుకుంటుందని ఆ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి, ఇటీవల పార్టీలో చేరిన సీనియర్ నాయకులు ముజఫర్ అలీఖాన్, విజయసింహారెడ్డిలతో కలిసి మలక్‌పేటలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గురువారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ అక్బర్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్‌గా భావిస్తూ.. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. 15 ఏండ్ల ఎంబిఎం పాలన నుంచి మలక్‌పేట్ ప్రజలకు విముక్తి లభించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ కార్యకర్త, నాయకుడు ప్రజల వద్దకు వెళ్లి..కాంగ్రెస్ అవసరం రాష్ట్రానికి ఉందని తెలియజేయాలని సూచించారు. అనంతరం ముజఫర్ అలీ, విజయసింహారెడ్డి మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడైన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం వలన మలక్‌పేట్ అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజవర్గంలోని యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటాడని వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే అన్నట్లుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ మొఘల్‌పురాలో హింద్ కల్చరల్ సొసైటీ ప్రెసిడెంట్ ఖీద్ దసరా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, సయ్యద్ ఫియాజుద్దీన్, ఎమ్ ఎ సత్తార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు వీరమణి, రుబీనా నాజ్, మీర్ ముజఫర్ అలీ అబేదీ, నుస్రత్ జహాన్, మౌజమ్ అన్సార్‌లు హాజరై సందడి చేశారు. అనంతరం కమిటీ సభ్యులు సన్మానించారు. నవతెలంగాణ - ధూల్ పేట్

'మహమ్మద్ మోహినుద్దీన్ కుటుంబాన్ని ఆదుకుంటా'



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వారా రోడ్‌లో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మాజీ నాయకులు మహమ్మద్ మోహినుద్దీన్ గుండె పోటుతో అకాల మరణం చెందారు. ఈ మేరకు గురువారం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ మోహినుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు మక్బూల్, డివిజనల్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం హర్షనీయం'



నవతెలంగాణ- బడంగ్ పేట్

హైదరాబాద్ నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన 33వ సి.దేవేందర్ యాదవ్ మెమోరియల్ రన్‌లో ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకోవడం హర్షనీయమని ప్రభుత్వ జిల్లా పరిషత్ బడంగ్‌పేట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జున్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 10 సంవత్సరాల బాల బాలికలు, అండర్ 12 సంవత్సరాల బాల బాలికలు, అండర్ 15 సంవత్సరాల బాల బాలికలు 2018 సంవత్సరాల మెన్, ఉమెన్ విభాగాలలో మంచి ప్రతిభ కనబరిచి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాథోడ్ ఉస్మానియా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డీన్ ప్రొఫెసర్ రాజేష్ తదితరుల ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంస పత్రాలు, మెడల్స్ అందుకున్నారన్నారు.

ప్రతిభ కనబరిచిన విజేత క్రీడాకారులు...

10 సంవత్సరాల బాలబాలికల్లో రక్షిత 1కిలో మీటర్లో మూడో స్థానం, వరలక్ష్మి 1కిలోమీటర్లో ఐదో స్థానం, యశ్వంత్ 1కిలోమీటర్లో ఐదవ స్థానం, దివ్య 1కిలోమీటర్లో ఎనిమిదవ స్థానం, వరుణ్ 1కిలోమీటర్లో పదవ స్థానం, భవాని 1కిలోమీటర్లో పదవ స్థానంలో విజయం సాధించినట్లు తెలిపారు.

అదేవిధంగా 12 సంవత్సరాల బాలబాలికలు...పార్వతి 1కిలోమీటర్లో 1వ స్థానం, సంతోషం 1కిలో మీటర్లో ఏడవ స్థానం, నందిని 1కిలో మీటర్లో పదవ స్థానంలో గెలిచారు. 15 సంవత్సరాల బాలబాలికలు.. కార్తికేయన్ 2 కిలోమీటర్లో నాల్గొవ స్థానం, గ్రేస్ మేరీ 2 కిలో మీటర్లో నాల్గొవ స్థానం, అనూష 2కిలో మీటర్లో ఐదవ స్థానం, శివ చరణ్ 2 కిలోమీటర్లో ఎనిమిదవ స్థానం, లావణ్య 2 కిలోమీటర్లో పదవ స్థానంలో గెలుపొందారు. 18 సంవత్సరాల బాలబాలికలు.. నందిని 3కిలోమీటర్లో ఏడవ స్థానం, నవీన్ 3కిలోమీటర్లో పదవ స్థానం, నందిని 3కిలో మీటర్లో పదవ స్థానంలో గెలిచారు. పురుషులు.. నాలుగు కిలోమీటర్ల పరుగు పందెంలో డాక్టర్. సోల పోగుల స్వాములు సిల్వర్ మెడల్ సాధించారు. ప్రతిభ కనపర్చిన క్రీడాకారులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జ్యోతి, వెంకటరమణారెడ్డి, అరుణ, వెంకటనారాయణ రెడ్డి, సంగీత, వనజ, శోభారాణి, జంగయ్య, అంజయ్య, సూర్యప్రభ, సత్యనారాయణ గౌడ్, జానకిరామ్, మురళీకృష్ణ చారి అభినందనలు తెలిపారు.

ప్రచార రథాలను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ - మీర్‌పేట్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి గురువారం మీర్‌పేట్ కార్పొరేషన్ లెనిన్ నగర్ కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఐదేండ్లలో వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని వివరించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కళ్ళు ఉండి చూడలేని స్థితిలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.కోట్లతో బాలాపూర్ చౌరస్తా నుండి నాదర్‌గుల్ వరకు రోడ్డు వెడల్పు చేసి, సెంట్రల్ లైటింగ్‌తో విస్తరణ చేస్తే..రోజు అదే రోడ్డుపై తిరుగుతూ కూడా అభివృద్ధి చేయడం లేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి, మరోసారి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

చంద్రబాబు విడుదల పట్ల హర్షం

- ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం సీనియర్ నాయకులు బసవప్ప ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్‌లోని జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్ మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, సయ్యద్ రషీద్ ,పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి హ్యాట్రిక్ విజయం అందిద్దాం

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా మూసాపేట సర్కిల్ ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని గురువారం జింకలవాడ, ప్రభాకర్ రెడ్డి నగర్‌లో నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. రాబోవు ఎన్నికలలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. డివిజన్ కార్పొరేటర్ బస్తీలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికులకు ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం తపించే బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో మరో సారి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. తిరిగి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు క్లుప్తంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం



నవతెలంగాణ కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం. ప్రతాప్ గౌడ్ , యువ నేస్తం ఫౌండేషన్ చైర్మెన్ కె.పి. విశాల్ గౌడ్ అన్నారు. నాగర్ కర్నూల్, కల్వకుర్తిలో రాహుల్ గాంధీ విజయభేరి సభలో టీపీసీసీ అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి సమక్షంలో యువ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కె.యం ప్రతాప్ మాట్లాడుతూ...ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను స్వాగతిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీలను అందిస్తామని తెలిపారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేసిందన్నారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తామన్నారు. రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి ఈ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాలను బైట పెట్టేందుకు, బలమైన పార్టీ అవసరమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరామనీ, ఇంకా చాలా మంది కార్యకర్తలు తమతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు.

ఇంకా రెండు స్థానాలు పెండింగ్‌లోనే..!

- మేడ్చల్-మల్కాజిగిరిలోనూ సేమ్ సీన్
- 35 మందితో బీజేపీ మూడు జాబితా విడుదల

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న బీజేపీ పార్టీ పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటించలేకపోతుంది. గురువారం మొత్తం 35 మందితో కూడిన మూడో జాబితాను ప్రకటించింది. ఇప్పటికే రెండు జాబితాలను కమలం పార్టీ వెల్లడించింది. థర్డ్ లిస్టులో కూడా బండారు దత్తాత్రేయ కుమార్తెకు మొండి చెయ్యి ఎదురైంది. అలాగే నాంపల్లి, కంటోన్మెంట్, కూకట పల్లి, శేరిలింగంపల్లి, మల్కాజ్‌గిరి స్థానాలను బీజేపీ నాయకత్వం పెండింగ్‌లో పెట్టింది. జనసేనకు కూడా కొన్ని సీట్లు కేటాయించే అవకాశం ఉంది. దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. మరోవైపు నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుండడంతో ఆ పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించకపోవడంపై ఆశావహులు, పార్టీ క్యాడర్ అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాజాగా సీపీఐ(ఎం) సైతం నగరంలోని ముషీరాబాద్ స్థానం నుంచి పోటీ చేయనున్నట్టు ప్రకటించింది.

ఏడు స్థానాలకు అభ్యర్థులు వీరే..!

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 15 నియోజవర్గాలకుగాను బీజేపీ తొలివిడత జాబితాలో నగరం నుంచి ఏడుగురికి చోటు కల్పించిన విషయం తెలిసిందే. తాజాగా మేడ్చల్‌తో కలిపి మరో ఏడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ముషీరాబాద్ నుంచి పోస రాజు, మలక్‌పేట్ నుంచి శ్యామ్‌రెడ్డి సురేందర్‌రెడ్డి, అంబర్‌పేట నుంచి కృష్ణ యాదవ్, జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి, సనత్‌నగర్ నుంచి మర్రి శశిధర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి మేకల సారంగపాణి, ఉప్పల్ నుంచి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు టికెట్ లభించింది. ఇప్పటికే ప్రకటించిన జాబితాలో ఖైరతాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, గోషామహల్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రాజాసింగ్, కార్వాన్ నుంచి అమర్ సింగ్, చార్మినార్ నుంచి మేఘారాణి, చాంద్రాయణగుట్ట నుంచి సత్యనారాయణ ముది రాజ్, యాకుత్‌పూర నుంచి వీరేందర్ యాదవ్, బహదూర్ పుర నుంచి వై. నరేష్ కుమార్, కుత్బులాపుర్ నుంచి కూన శ్రీశైలం గౌడ్‌కు కేటాయించారు.

ప్రజాసేవ కోసం ఆస్తులైనా అమ్ముతా..

- కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నన్ను నమ్మిన క్యాడర్ కోసం పనిచేస్తా
- నా పైన వ్యక్తిగత విమర్శలకు దిగుతున్న మంత్రి ఖబర్దార్
- ఎమ్మెల్యే మైనంపల్లి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజలలో దేవుని కూడా హేళన చేస్తున్న నీకు సరైన గుణపాఠం ప్రజలనుంచి త్వరలోనే వస్తుందని, 30 సంవత్సరాల నుండి ప్రజాసేవలో ఉన్నాను కాబట్టే ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారని, నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు, నాతో నడిచి వచ్చే నా క్యాడర్ కోసం పనిచేస్తూ, ప్రజలతోనే ఉంటానని, ప్రజల ఆశీర్వాదంతో మల్కాజిగిరిలో మరోసారి ఎమ్మెల్యేగా గెలవబోతున్నానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక మాఫియా, ప్రభుత్వ సీలింగ్ భూములను ఎన్నికలకు నెల, రెండు నెలల ముందు ఎన్ఓసి తీసుకొని లక్షల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నావు, వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులను కచ్చితంగా జైలుకు పంపుతామన్నారు. హరీశ్ రావు చిన్ననాటి నుండి నీ స్థాయి ఏందో తెలుసు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుడివై ఉండి లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నాడని, అవినీతికి పాల్పడే మంత్రి మల్లారెడ్డి అల్లుడికి టిక్కెట్ ఇచ్చి నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. ఢిల్లీ హెూటల్ రూమ్‌లలో మీ భాగవతాలు బయట పెడితే మీరు ఒక్కరు కూడా రోడ్ల మీద తిరగరని, మల్లారెడ్డి నీది నీ అల్లుడుది క్లబ్‌లు, పబ్‌లు అమ్మటి తిరిగే చరిత్ర మీది, అవసరమున్నప్పుడు బయట పెడతా ఖబర్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అవినీతి మంత్రుల పని పట్టడం ఖాయమని, బఫున్ల వ్యవహరిస్తున్న మంత్రి మల్లారెడ్డి మరోసారి తన పై నోరు జారి నన్ను తగ్గించే ప్రయత్నం చేస్తూ, తనపై వ్యక్తిగత విమర్శలకు దిగితే బాగుండదని గట్టిగా హెచ్చరించారు. అవినీతి మంత్రి, అల్లుడు ఇచ్చిన డబ్బులు తీసుకొని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది : కార్పొరేటర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హైట్రిక్ విజయం సాధిస్తుందని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. గురువారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందని, సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందన్నారు. ప్రతిపక్షాలకు ఊహ కందని విధంగా రూపొందించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, రైతు బంధావుడు, మహిళల పక్షపాతి అని, ఈ



మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని మరోసారి అవకాశం ఇచ్చి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూకట్‌పల్లి టికెట్ బీజేపీకి కేటాయించాలని మౌనదీక్ష



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా, బీజేపీ పార్టీ, జనసేన పార్టీతో పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన టికెట్ ఖచ్చితంగా బీజేపీ అభ్యర్థికే ఇవ్వాలని కోరుతూ, కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ కార్యాలయం వద్ద అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన, మౌన దీక్షలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రేజేశ్వర్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. బీజేపీకే కూకట్‌పల్లి సీటు కేటాయించాలని తమ పదవులకు రాజీనామా చేసామన్నారు. గురువారం మౌన దీక్ష చేపట్టామని, శుక్రవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరాహార దీక్ష చేస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ టిక్కెట్ బీజేపీ అభ్యర్థికే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్య ప్రకాష్ రావు, అర్కనపల్లి సూర్యారావు, రాష్ట్ర నాయకులు, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ వాసులందరం ఎమ్మెల్యేకు మద్దతుగా ఉంటాం..



నవతెలంగాణ- కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయర్ గూడ లోని గ్రీన్ ఓక్ అపార్ట్‌మెంట్, దక్షా సదన్ అపార్ట్‌మెంట్ వాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై, ఏకగ్రీవంగా తమ అపార్ట్‌మెంట్ వాసులందరం ఎమ్మెల్యేని తిరిగి కారు గుర్తుపై ఓటు వేసి మళ్లీ గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసుదేవరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కె.యం. ప్రతాప్‌ను కలిసిన రాచనోళ్ల లక్ష్మి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు శ్రీ కె.యం.ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా, ప్రతాప్‌ని తన నివాసంలో రాచనోళ్ల లక్ష్మీ కలిసి, శాలువాతో సత్కరించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, ప్రతాప్ శిష్యురాలు రాచనోళ్ల లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగలక్ష్మి, 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలి రేమతుల్లా, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ మహిళ కాంగ్రెస్ పార్టీ, డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ విజయాలకు అస్త్రాలు



- **ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్రంలోని బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాలకు అస్త్రాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం సాయంత్రం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి , గాంధీ నగర్‌లోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన "ప్రజా ఆశీర్వాద సభ" కు ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడవసారి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు ఈ నెల రోజులపాటు సమిష్టిగా భారీ మెజార్టీ రాబట్టేందుకు కసిగా పనిచేస్తే హ్యాట్రిక్ విజయాన్ని సాధించుకోగలమని భరోసా నింపారు. మీలో ఒక కుటుంబ సభ్యుడిగా నియోజకవర్గ సేవకుడిగా అహర్నిశలు శ్రమిస్తానని మీ ఆశీర్వాదం నాకు కొండంత బలం అని పునరుద్ఘాటించారు. అనంతరం గాంధీనగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చికెన్ నయీమ్ భాయ్ సుమారు 60 మంది తో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, మాజీ వైస్ చైర్మెన్ కటకం జయరాం, ప్రధాన కార్యదర్శి జి .సుధాకర్, సీనియర్ నాయకులు గౌస్, ఖాజాభాయ్, అబ్దుల్ ఖాదర్, జల్ద లక్ష్మీనాథ్, సుబ్బా రెడ్డి, సిరాజ్, క్రాంతి యాదవ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ కంచుకోట



- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సాయంత్రం గాజులరామారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుపరిచే ఆరు గ్యారంటీలు, కాంగ్రెస్ పార్టీ విశిష్టత, చరిత్రను ఇంటింటికి తెలియజేస్తూ కరపత్రాలను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేస్తూ చేయి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను నమ్మకద్రోహం చేయడంలో చరిత్ర సృష్టించాయని వారి మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండ కాంగ్రెస్ జెండా అని నినాదాలు చేస్తూ ప్రచారంలో జోష్ పెంచారు. ఈ కార్యక్రమంలో కుత్బులాపూర్ మైనారిటీ విభాగం లాల్ మహమ్మద్, బీసీ.సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, (ఏ) బ్లాక్ ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మి, చైతన్య పున్నారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు మండవ శివకుమార్ ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దండే రాజు, పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, సీనియర్ నాయకులు ఆబేద్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్‌లు, మౌలానాల అభ్యున్నతి ఎంతో కృషి చేశాం..

- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గురువారం షాపూర్ నగర్‌లోని ఎన్.జే.ఎస్ గార్డెన్‌లో ముస్లిం మైనారిటీ మౌలానా, ఇమామ్, మోజంలు టీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానందకి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ మజిలీస్ ఉల్ ఉలామా వల్ హఫ్ఫాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఇమామ్‌లు, మౌలానాలకు కనీస వేతనం అందజేసి వారి అభివృద్ధికి కృషి చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ యేనన్నారు. అదేవిధంగా మైనారిటీల అభ్యున్నతి కోసం కృషి చేసిన పార్టీ కూడా బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. రానున్న రోజుల్లో అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని, మైనారిటీల అభ్యున్నతి కోసం ఆలోచించే గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు మైనారిటీలంతా ఒక్కతాటిపై ఉండి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. ఈ



కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు మౌలానా హనీఫ్ ఖాన్ సాహెబ్, మౌలానా ఇంతియాజ్ సాహెబ్, మౌలానా అస్లం సాహెబ్, హఫీజ్ అబ్దుల్ రెహమాన్ సాహెబ్, మౌలానా అబ్దుస్ సమాద్ సాహెబ్, ముఫ్తీ వాలి ఉల్లా సాహెబ్, తయ్యబ్ ఫజ్లూరు రహమాన్ సాహెబ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- **ఎమ్మెల్యే అభ్యర్థి కోలన్ హన్మంత్ రెడ్డి**

నవతెలంగాణ-దుండిగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతితో ప్రాజెక్టుల డొల్లతనం ఒక్కొక్కటి బహిర్గతం అవుతున్నాయని, సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ప్రాజెక్టులను పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఏఐసీసీ సోషల్ మీడియా ప్రతినిధులు, షమ్మద్ మహమ్మద్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పనితీరును పరిశీలించేందుకు వచ్చిన ఏఐసీసీ సోషల్ మీడియా ప్రతినిధులు విచ్చేయడంతో.నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్, హన్మంత్ రెడ్డిని కలిసి పార్టీ సోషల్ మీడియా ప్రచారానికి సంబంధించిన సమాచారం తెలుసుకున్నారు. అనంతరం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... కాళేశ్వరంలో అవినీతి జరిగిందని గతం నుండి చెప్పినప్పుడు కేసీఆర్ సవాల్ విసిరారని, ఇవ్వాళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించారన్నారు. లక్షకోట్లతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష్మీ ప్రాజెక్ట్ వద్ద మూడు పిల్లర్లు కూలిపోవడం, అన్నారంలో పగుళ్లు వచ్చి నీరు బయటకు వచ్చిన ఘటనలు అత్యంత దారుణం అని తెలిపారు. కేసీఆర్ అవినీతితోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ విఫలం అయిందని మండిపడ్డారు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు, మద్దతు ధరకు రూ.500



బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణ రైతులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో రానున్న కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. నియంత పాలనకు చర్మ గీతం పాడేందుకు తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి కొలను శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిసీసీ ప్రధాన కార్యదర్శి జోష్నా శివారెడ్డి , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ని ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు..

- **రోడా మేస్త్రి నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలోకి చేరిన యువకులు**
- **మాజీ ఎమ్మెల్యే ,బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రాన్ని అవినీతిమయంగా, అరాచకాలకు అడ్డాగా మార్చేసిన బీఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం సాయంత్రం చింతల్ డివిజన్, రోడా మేస్త్రి నగర్ (ఏ) లో బీజేపీ నాయకుడు బిల్లా వెంకటేష్ ఆధ్వర్యంలో రోడా మేస్త్రి నగర్‌కు చెందిన స్థానిక బీఆర్ఎస్ యువ నాయకులు వినయ్, వేణు, గోపాల్ ఆనంద్ వారి మిత్ర బృందంతో కలిసి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ మేరకు వారికి (కమలం)బీజేపీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లిందని ప్రజలంతా బీజేపీ వైపు ఉన్నారని, స్వచ్ఛందంగా తరలివచ్చి బీజేపీలో



చేరుతామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవగానే బస్తీలలో మౌలిక సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పని చేస్తానన్నారు. రాష్ట్రంలో, కుత్బుల్లాపూర్‌లో కమలం జెండా ఎగరం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో మున్నా, వరుణ్, అజయ్, కుమార్, రమేష్, సాయికిరణ్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, నాయకులు కూన జగన్, సత్యం, సంతోష్, గుండప్ప, చెన్నమ్మ మాడప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com



ఎన్నికల నేపథ్యంలో సంతోష్ నగర్ డివిజన్ ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్ లక్కీ రెస్టారెంట్ చౌరస్తా బన్నాక ఈది బజార్, మౌలానా, ఆజాద్ నగర్, ఆర్ సి నగర్, వికాస్ నగర్ మీదుగా ఐ ఎస్ సదన్ చౌరస్తా డివిజన్ ఆవరణలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ బిరుదు రాజు రోహిత్ రాజు ఆదేశం మేరకు ఏసీపీ మహమ్మద్ గౌస్ నేతృత్వంలో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో సంతోష్ నగర్ డీఐలు, ఎస్సైలు, సీఐ ఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో కొన్ని క్రిటికల్ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా వారికి ధైర్యం చెప్పే విధంగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని ఫ్లాగ్ మార్చ్ తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఐ ఎస్ సదన్ పోలీస్ స్టేషన్ సీఐ డీఐ ఎస్ఐలు బ్రహ్మచారి శ్రీనివాస్ తో పాటు 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్సైఐ నాను నాయక్ పోలీస్ బలగాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంతోష్ నగర్

దుబాయ్‌లో తెలంగాణ సంగీత హారతి



నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ సంగీత సేవా సంస్థ నిర్వహణలో దుబాయ్ లోని ఒక హెూటల్ వేదిక గా స్వాతంత్ర భారతి కి తెలంగాణ సంగీత హారతి పేరిట మూడు గంటల పైగా సంగీత కార్యక్ర మం జరిగింది. ప్రముఖ గాయకుడు బాపు శాస్త్రి సహా గాయకులు దివ్య కాంతి, శ్వేత, ప్రశాంతి,ప్రగతి తదితరులు తో కలసి హిందీ తెలుగు సినీ పాటలతో శ్రో తలను ఉర్రుతలూగించారు. ప్రదానంగా బాపు శాస్త్రి కోటీ సంగీత దర్శకత్వంలో బాలు పాడిన పాటలను హృద్యంగా గానం చేశారు నటుడు సాయి కిరణ్ జయ జయహే తెలంగాణ పాట తన గళం తో ఆకట్టుకున్నారు అంతర్జాతీయ మనీషా పురస్కారాలను టీ.ఎస్. పీ.జీ. సీ. ఉన్నత అధికారి డాక్టర్ టీ.అర్.కే.రావు, పారిశ్రామిక వేత్త టీ. రామ కుమార్, రామ్ చందర్ రెడ్డి,మరియు సత్యం,నట గాయకుడు సాయి కిరణ్, జ్యోతిష్య వేత్త వీరభద్ర దైవజ్ఞ, డబ్బింగ్ కళా కారుడు అర్. సీ.ఎం. రాజు,వెంకటేష్ గుప్త తదితరులను సత్కరించారు. శ్రీనివాస్ పాల్తి మల్లేష్ , శశిధర్ పాల్గొన్నారు



కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని బీజేపీ ప్రకటించడాన్ని స్వాగతిస్తూ రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లో బీజేపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని, తమ సంపూర్ణ మద్దతు తెలుపుతామని ఓబీసీ సెంట్రల్ కమిటీ జాతీయ బీసీ మహిళా సమాఖ్య చైర్ పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 'ప్రధాని నరేంద్ర మోడీ న్యాయ కత్వాన్ని బలపరుద్దాం' అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాటాడుతూ గత ఏడు దశాబ్దాలకు పైగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోగానీ బీసీని ముఖ్యమంత్రిని చేయలేదన్నారు.40 ఏండ్లుగా ఎదురు చూసిన బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించి, 27 శాతం నీట్ ఎంబీబీఎస్‌లో రిజర్వేషన్స్ కల్పించిందన్నారు. దళిత, ఆదివాసీ సంఘాలు బీసీ ముఖ్యమంత్రికి మద్దతు తెలిపాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చీఫ్ అడ్వైజర్ యు.చిన్నయ్య, ఓబీసీ కేంద్ర కమిటీ ఉద్యోగ సంఘాల నేతలు మల్లేష్ యాదవ్, వెంకట్ యాదవ్, సీహెచ్.రమేష్, ఎం. జయప్రకాష్, కోట అర్చన నేత, పెంజర్ల అనురాధ, ఉపాధ్యక్షులు అక్కెనపల్లి శ్రీనివాస్ చారీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.మహేష్ గౌడ, బి.శ్రీకాంత్ లాల్, అంబిక కుర్మ, బొగ్గారపు ఉమ, లలిత్ కుమార్, పద్మ గౌడ్, మంగళగిరి శ్వేత, అల్వాల సువర్ణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక నిబంధనలు పాటించాలి..

గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

దీపావళి పండుగ నేపథ్యం లో బాణాసంచా దుకాణా దారులు అగ్నిమాపక శాఖ జారీ చేసిన నిబంధనలను పాటిం చాలని గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ ఎన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురు వారం గౌలిగూడాలోని అగ్నిమాపక కేంద్రంలోని ఆయన చాంబర్ మాట్లాడుతూ.. బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు జిహెచ్ఎంసి, స్థానిక పోలీస్ స్టేషన్, అగ్నిమాపక కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. టపాకాయ (బాణాసంచా) దుకాణ నిర్వాహకులు ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.దుకాణాన్ని రేకుల షెడ్డులో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిషేధిత బేరియం టపాకాయలను అమ్మ వద్దని కోరారు. దుకాణంలో లూజ్ వైరింగ్ ఉండరా దన్నారు. దుకాణానికి దుకాణానికి 50 మీటర్ల దూరం ఉండాలని సూచించారు. దుకాణాల వద్ద రెండు డ్రమ్ముల్లో నీరు, రెండు బకెట్లు ఉంచుకోవాలన్నారు. ఒక ఏరియాలో 100 దుకాణాల మాత్రమే అనుమతిలిస్తున్నా మన్నారు. దుకాణాల ముందు టపాకాయలు పేల్చవద్దని సూచించారు. అగ్నిమాపక నిబం ధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. అత్యవసర సమయంలో అగ్నిమాపక కేంద్రం నెంబర్ 101కు కాల్ చేయాలని కోరారు.

రాజకీయాలను ప్రభావితం చేసిన కృష్ణ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

సి.కృష్ణయాదవ్‌కు అనుహ్య పరిణామాల మధ్య అంబర్‌పేట బీజేపీ టికెట్ వరించింది. కృష్ణ. యాదవ్ ఇటీవలే బీఆర్ఎస్ పార్టీలో నుంచి బీజేపీలో చేరారు. అయితే అంబర్‌పేట నియోజకవర్గానికి ఆయనకు సుదీర్ఘ అనుబంధం ఉంది. అంబర్‌పేట ప్రాంతంలో భాగమైన హిమాయత్ నగర్ నియోజకవర్గం నుంచి 1991, 1999 లో వరుసగా రెండు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. రెండు సార్లు మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. కాగా కొన్ని పరిణామాలతో రాజకీయాలకు దూర మయ్యాడు. తిరిగి 2009లో ఎన్నికల్లో పోటి చేసి ఓడిపోయారు. నగర రాజకీయాల్లో ఒక దశలో క్రియశీల పాత్ర పోషించారు. తాజాగా బీజేపీ నుంచి టికెట్ తెచ్చుకుని బరిలో నిలవనున్నారు.

నిచ్చెన జారి కింద పడి కార్మికుడు మృతి చెందిన ఘటన పంజాగుట్టలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ అపార్ట్మెంట్లో వైర్ తీగలు పైప్ లైన్ పనులకు దినసరి కూలీగా వచ్చిన కార్మికుడు కైలాష్ జేనా (35) ఇనుప స్టూల్ పై నిచ్చెన వేసుకొని పనులు చేస్తున్నాడు. ఈ తరుణంలో ప్రమాదవశాత్తు జారీ కింద పడగా గాయాల పాలైన అతన్ని అమీర్‌పేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఒరిస్సా రాష్ట్ర వాసి అయిన మృతునికి కూతురు, కుమారుడు , భార్య ఉన్నారు. అతను ప్రస్తుతం సనత్ నగర్‌లో స్నేహితులతో కలిసి నివాసం ఉంటున్నాడు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థిగా పూసరాజు



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి టికెట్ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ప్రధాన అనుచరుడైన ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజుకు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి పూస స్వామి కుమారుడైన పూసరాజు 2018లో బీజేపీలో చేరి డాక్టర్ లక్ష్మణ్ కు ప్రధాన అనుచరుడిగా ఎదిగారు. ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ పార్టీ పటిష్టతకు కృషిచేసిన కారణంగా, అదేవిధంగా డాక్టర్ లక్ష్మణ్ పోటీలో లేకపోవడంతో పార్టీ అధిష్టానం పూసరాజు రాజకీయ ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. తనపై నమ్మకంతో తనకు ముషీరాబాద్ టికెట్ కేటాయించినందుకు డాక్టర్ లక్ష్మణ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పూసరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



బీసీ కమిషన్ చైర్మెన్‌ను కలిసిన ఎంపీ ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళ భరణం కృష్ణమోహన్ రావు జన్మదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి రాజ్ కుమార్ తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి రాజేందర్

'ఈవీఎం వద్దు బ్యాలెట్ ముద్దు'

- తెలంగాణ చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్‌కు బహిరంగ లేఖ అందజేత



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎం మిషన్లను రద్దు చేసి బ్యాలెట్ పేపర్‌తో ఓటర్లు ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలంగాణ చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్‌ను గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఈవీఎం మిషన్లు రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ చీఫ్ ఎలక్ట్రాల్ ఆఫీసర్‌కు బహిరంగ లేఖ అందజేశారు. తెలంగాణలో 3వ తేదీ నుండి జరుగుతున్న నామినేషన్‌లకు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులకు ఓటు ధ్రువీకరణ సర్టిఫికేట్ ను 119 నియోజక వర్గాల్లో వెంటనే ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఎలక్ట్రోల్ ఆఫీసర్, ఎమ్మార్వోలు నిర్లక్ష్యం వహిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్లు ఎన్నికల నియమావళి 1959 యాక్ట్ 29(ఎ)ను సంపూర్ణంగా అమలు చేసి నామినేషన్లు వేసే వారికి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి బలపరిచే అభ్యర్థులు, పోటీ చేసే వారికి ఓటు హక్కు పరిశీలించి ఎన్నికలో పోటీ పరిచే వారికి ఓటు హక్కు పరిశీలించి అభ్యర్థుల అఫిడివిట్‌తో పాటు నామినేషన్ వేసే అభ్యర్థికి తూచ తప్పకుండ నామినేషన్ సక్రమంగా జరిగే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 30న జరగనున్న తెలంగాణ ఎన్నికలో వెంటనే కౌం టింగ్ చేయాలని, ఆన్‌లైన్ ద్వారా నామినేషన్లు వేయటానికి వేసులుబాటు చేయాలని, రాష్ట్రం లో అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఓటు హక్కు పరిశీలించే విధంగా కలిపించాలని, ఈ నెల 3 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు మద్యాన్ని నిషేదించాలని, ప్రతి ఒకరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఈ ఎన్నికలో నూటికి నూరు శాతం పోలింగ్ జరగాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఓటు అమ్ముకోవద్దు మద్యానికి బానిసలు కాకుండా ఓటు వేయటానికి వెళ్లేవారు మద్యం తాగకుండా ఎన్నికల్లో పాల్గొనే విధంగా ఎన్నికల కమిషన్ తగిన కార్యచరణ ప్రకటించాలని ఆయన కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం, తెలంగాణ డీజీపీ ప్రత్యేక దృష్టి పెట్టి శాంతి, భద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో జరిగే విధంగా సంబంధిత అధికా రులకు ఆదేశాలు ఇవ్వాలని, మైక్‌లకు పర్మిషన్ పెట్టిన వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా మం జూరు చేయాలని, ఎన్నికలో పాల్గొనే అభ్యర్థులకు పూర్తి భద్రత కల్పించాలని సంబంధిత అధి కారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన బహిరంగ లేఖలో తెలపడం జరిగిందని చెప్పారు.

'అత్యాధునిక కర్మాగారంతో ఫసెడ్ విభాగంలోకి ప్రవేశించిన ఫెనెస్టా'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారతదేశపు నంబర్ వన్ విండోస్, డోర్స్ బ్రాండ్ కావడంతో పాటుగా భారతీయ ఫెనెస్ట్రేషన్ పరిశ్రమలో ప్రముఖమైన పేరుగా గుర్తింపు పొందిన ఫెనెస్టా, హైదరాబాద్‌లో అత్యాధునిక ఫసెడ్ తయారీ సౌకర్యాన్ని ప్రారంభించడంతో దేశీయ ఫసెడ్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉందని ఫెనెస్టా బిల్డింగ్ సిస్టమ్స్ బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది విండోస్, డోర్స్ మార్కెట్‌లో దాని నైపుణ్యం, శ్రేష్ఠతను ఉపయోగించుకుని, ఫసెడ్ విభాగంలోకి ఫెనెస్టా వ్యూహాత్మక ప్రవేశాన్ని సూచిస్తుందన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో సమలేఖనం చేయబడిన, ఫెనెస్టా, ఫసెడ్ ఫ్యాక్టరీ యూరప్ నుండి తీసుకువచ్చిన అత్యాధునిక యంత్రాలను కలిగి ఉందని, ఫసెడ్ ప్యానెల్ అలాగే అల్యూమినియం కిటికీలు, తలుపులు తయారు చేయడానికి తగిన సౌకర్యాలు కలిగిన ఈ సదుపాయం ఫెనెస్టా తయారీ సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందన్నారు.తమ కస్టమర్‌లకు సమగ్ర ఫెనెస్ట్రేషన్ సొల్యూషన్‌లను అందించడానికి ఇప్పటికే ఉన్న మార్కెట్ అంతరాలను తగ్గించాలనే ఫెనెస్టా ప్రయత్నాలకు అనుగుణంగా ఫసెడ్ విభాగంలోకి ఈ వ్యూహాత్మక తరలింపు సమలేఖనం చేయబడిందని, డిజైన్, మాన్యుఫ్యాక్చర్, ఇన్‌స్టాల్, అసాధారణమైన కస్టమర్ సేవలకు సంబంధించిన ఖచ్చితమైన ఇంటిగ్రేటెడ్ విధానం ఫెనెస్టా తమ కస్టమర్లకు అత్యుత్తమ క్లాస్ సొల్యూషన్ లను అందించడంలో సహాయపడుతుందని.ఫెనెస్టా ప్రస్తుత ఫసెడ్ మార్కెట్‌లో అంతరాలను తగ్గించడం విండోస్, డోర్స్ విభాగంలో తమ విజయానికి అద్దం పడుతూ ఈ విభాగంలోని ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటిగా మారడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు.